ప్రజాశక్తి

గురువారం 21 ఆగస్టు 2025

8 పేజీలు

విశాఖపట్నం

అనకాపల్లి

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను...

ఆర్సెలార్ మిట్టల్‌కు అప్పగించే యత్నం

- కాపాడుకునేందుకు రాష్ట్ర ప్రజలు ముందుకు రావాలి
- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిహెచ్.నర్సింగరావు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆర్సెలార్ మిట్టల్‌కు అప్పగించే కుట్ర జరుగుతోందని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు పేర్కొన్నారు. సిఐటియు విశాఖ జిల్లా కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బిజెపి ప్రభుత్వ కుట్రలో భాగంగా విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పుడున్న 300 మంది స్థానిక కాంట్రాక్టర్లను తొలగించి బయటవారిని రప్పించి ఆర్సెలార్ మిట్టల్‌కు అప్పగించడానికి రంగం సిద్ధం చేసిందని తెలిపారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మంగళగిరి టిడిపి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం కొన్ని చవకబారు వాదనలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కార్మికుల నైపుణ్యాన్ని అభివృద్ధి చేయడానికి పెద్ద కాంట్రాక్టర్లకు టెండర్లు పిలిచారని సమర్థించుకోవడం సరైందికాదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో కాంట్రాక్టు కార్మికులతో సహా నైపుణ్యంతో కలిగిన కార్మికులు దేశంలో మరే స్టీల్‌ప్లాంట్‌లో లేరని చెప్పారు. నాణ్యతలో విశాఖ స్టీల్‌ప్లాంట్ నేటికీ ప్రథమంలో ఉందని, ఇతర స్టీల్‌ప్లాంట్‌ల కంటే విశాఖ స్టీల్ టన్నుకు కనీసం రూ.5 వేలకు పైగా అదనంగా అమ్మగలుగుతున్నారని గుర్తుచేశారు. పల్లా శ్రీనివాసరావు పదే పదే విశాఖ స్టీల్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్లపై తీవ్రంగా విరుచుకుపడుతూ పనిచేయని నాయకులు 2 వేల మంది ఉన్నారని ఆరోపిస్తున్నారని, ఎవరున్నారో చూపించాలని సవాల్ విసిరారు. బయోమెట్రిక్ పద్ధతిలో స్టీల్‌ప్లాంట్‌లో 10 కిలోమీటర్ల వరకు లోపలకు వెళ్లిహాజరు వేసుకుంటేనే జీతం వస్తుందన్న విషయాన్ని గుర్తుచేశారు. ట్రేడ్ యూనియన్లు, కార్మికుల శ్రమతోనే ఏటా 50 లక్షల టన్నులు ఉత్పత్తి అవుతుందన్నారు. ఉత్పత్తి చేసే వారిపై హేళన చేయడం, కఠినంగా ఉంటామని హెచ్చరికలు చేయడానికి వీరికి ఏమి అధికారం ఉందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఇప్పటికీ అన్ని కార్మిక సంఘాలు, కాంట్రాక్టు కార్మిక సంఘాలు, ఆఫీసర్లు కలిసి పోరాటాలు చేస్తున్నామన్నారు. గత 5 సంవత్సరాల నుంచి సాగుతున్న ఈ ఉద్యమాన్ని బిజెపి మినహా అందరూ బలపర్చారని తెలిపారు. చంద్రబాబునాయుడు స్వయంగా తమ పోరాటానికి గట్టి మద్దతు ప్రకటిస్తూ పోరాటకమిటీకి లేఖరాసిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి కార్మికుల ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి సకలవిధాలా ప్రయత్నిస్తోందన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో మూడు బ్లాస్ట్‌ఫర్నేస్‌లను గత పదేళ్లలో ఎన్నడూ నడపలేదని, కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాతే నడుపుతున్నామని చెప్పడం ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అవివేకం అని ఘాటుగా విమర్శించారు. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లు గత ప్రభుత్వాలలో కూడా నడిచాయన్నారు. 2021 వ్యూహాత్మక అమ్మకం పేరుతో

మిగతా 2లో..

రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభం

- విఎంఆర్‌డిఎ డెక్ భవనంలో స్పోక్ సెంటర్ ఏర్పాటు

రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంలో ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు

ప్రజాశక్తి -ఎంవిపికాలనీ : నూతన ఆవిష్కరణలకు వేదికగా నిలవనున్న రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ యువతకు అందుబాటులోకి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళగిరి మయూరి టెక్‌పార్కు నుంచి బుధవారం ప్రధానహబ్‌తో పాటు విశాఖ కేంద్రంగా విఎంఆర్‌డిఎ డెక్ భవనంలో ఏర్పాటుచేసిన స్పోక్ (స్వతంత్ర) సెంటర్‌ను కూడా ప్రారంభించారు. ముందుగా రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టార్టప్ ప్రదర్శన స్టాళ్లను అతిథులు పరిశీలించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రాష్ట్ర అభివృద్ధికి కొత్త దిశను చూపుతుందన్నారు. విశాఖపట్నంలోని ఉపకేంద్రం వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇదొక మైలురాయి అని, భవిష్యత్తుతరాలకు ఈహబ్ మార్గదర్శకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. విశాఖపట్నంలో ప్రారంభమైన ఉప కేంద్రం కొత్త అవకాశాలను కల్పిస్తుందని, త్వరలోనే అనేక జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు ఇక్కడికి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం విప్ గణబాబు మాట్లాడుతూ, ఈ హబ్ స్పోక్ సెంటర్ రాకతో విశాఖపట్టణం బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ మాట్లాడుతూ, స్పోక్‌సెంటర్ ఉత్తరాంధ్ర అభివృద్ధి, పురోగతిలో ఒక గేమ్ ఛేంజర్ కానుందని అభివర్ణించారు. నాలెడ్జ్ పార్టనర్లుగా ఏయూ, గీతం యూనివర్శిటీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ సంస్థలు ఉంటాయని, ఇండస్ట్రియల్ పార్టనర్లుగా జిఎంఆర్, దివిస్, ఆర్సెల్లార్ మిట్టల్ సంస్థలు ఉంటాయని వివరించారు. విశాఖ వేదికగా ఏర్పడిన స్పోక్ సెంటర్ నిర్వహణకు వీలుగా రవి ఈశ్వరపు సిఇఒగా వ్యవహరిస్తారని, జెసి కన్వీనర్‌గా ఉంటారని తెలిపారు. 20 మంది సచివాలయ సిబ్బందిని కేటాయించామని పేర్కొన్నారు. అనుమతులు, రిజిస్ట్రేషన్ల ప్రక్రియల్లో సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. విఎంఆర్‌డిఎ కమిషనర్ విశ్వనాథన్, జెసి కె.మయూర్ అశోక్, ప్రజాప్రతినిధులు వేపాడ చిరంజీవిరావు, గణబాబు, గాదె శ్రీనివాసులునాయుడు, గండి బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక నేత ఎంకె.పాండేకు ఘన నివాళి

వార్త 8లో..

పారిశుధ్య కార్మికుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

వార్త 8లో..

న్యాయ పరిహారం చెల్లించకుంటే భూములిచ్చేందుకు ససేమిరా...

వార్త 3లో..

22, 23న జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్

- కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జాతీయ క్రీడా దినోత్సవం -2025ను పురస్కరించుకుని ఈనెల 22, 23 తేదీల్లో జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్ విశాఖపట్నంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని 'అమరావతి చాంపియన్ షిప్ కప్' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని తెలిపారు. జోనల్ స్థాయిలో పురుషులు, స్త్రీలకు 10 క్రీడలలో ఈ టోర్నమెంట్ జరుగుతుందని వివరించారు. స్పోర్ట్స్ మీట్ నిర్వహణపై అధికారులతో బుధవారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంబంధిత అధికారులందరూ సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేసి స్పోర్ట్స్ మీట్ విజయవంతం చెయ్యాలన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లా, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లాలకుకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారని చెప్పారు. ఆర్చరీ, అథ్లెటిక్స్, బాక్సింగ్, బాస్కెట్ బాల్, హాకీ, కబడ్డీ, ఖోఖో, వెయిట్ లిఫ్టింగ్, వాలీబాల్ క్రీడలలో అండర్-22 వయస్సు వారు, బాడ్మింటన్‌లో 19 సంవత్సరాల వయస్సు వారు పాల్గొంటారని వివరించారు. ఎక్కువ క్రీడా పోటీలు కొమ్మాది లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో జరుగుతాయని, బాస్కెట్ బాల్ చంద్రపాలెంలో, బాక్సింగ్ పోటీలు రైల్వే ఇండోర్ స్టేడియంలో జరుగుతాయని తెలిపారు. ఈ క్రీడా పోటీలలో 1800మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. 118 పురుషుల టీమ్‌లు, 117 మహిళల టీమ్‌లు, 20 మంది కోచ్‌లు, 20 మంది మేనేజర్లు పాల్గొంటారని వివరించారు. గెలుపొందిన వారిని ఈ నెల 24, 25, 26 తేదీలలో తిరుపతిలో జరిగే ఫైనల్ పోటీలకు వెళ్లడానికి బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్‌టిసి

మిగతా 2లో..

ప్రాణాలు పోసిన ఆపరేషన్లు

- ఏడాదిలో 18 బిఎంటి చికిత్సలు
- హోమీబాబా కేన్సర్ హాస్పిటల్ రీసెర్చి సెంటర్ రికార్డు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

విశాఖ అగనంపూడిలోగల హోమీ బాబా కేన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చి సెంటర్ (హెచ్‌బిసిహెచ్‌ఆర్‌సి) 18 మందికి ప్రాణాలు పోసిన ఆపరేషన్స్‌ను ఈ ఏడాది కాలంగా నిర్వహించింది. ఏడాది క్రితమే ఇక్కడ ప్రారంభించిన బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంట్ (బిఎంటి) యూనిట్ ద్వారా అనతికాలంలోనే 18 ట్రాన్స్‌ప్లాంట్‌లు విజయవంతంగా నిర్వహించడం ఒక రికార్డు. దెబ్బతిన్న బోన్ మ్యారోను రోగి లేదా దాత నుంచి తీసుకున్న ఆరోగ్యకరమైన స్టెమ్ సెల్స్‌తో భర్తీచేయడమే ఈ ఆపరేషన్. శరీరం అంతటా బోన్స్‌లోని చెడిపోయిన మూలుగులను తీసేసే ప్రక్రియ అంటే (టోటల్ బాడీ ఇర్రాడియేషన్ - బేస్డ్ కండిషనింగ్) అనే ప్రత్యేక వైద్యం రాష్ట్రంలో కొద్దిచోట్ల మాత్రమే ఉండడం ఒక ప్రత్యేకతగా చెప్పొచ్చు. ఈ 18 మందిలో 13 మంది రోగులు సొంత కణాలతో (ఆటోలాజస్), 5 దాతల కణాలతో (అలోజెనిక్) పద్ధతిలో చేసినట్లు ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచే కాకుండా హోమీబాబా కేన్సర్ ఆసుపత్రికి ఏటా 8000 మంది కొత్త రోగులు ఇతర రాష్ట్రాల నుంచి వస్తున్నారు. ఏటా 2వేలకు పైగా ప్రత్యేక చికిత్సలను ఆసుపత్రి వైద్యులు ఇక్కడ చేపట్టడం విశేషం. ఈ ఆసుపత్రిలో డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య పథకం, ఆయుష్మాన్ భారత్, బిజు స్వస్థ్య కల్యాన్ యోజన వంటి పథకాల ద్వారా రోగులకు ఉపశమనం కలుగుతోంది. సుశిక్షితులైన వైదులు, నర్సింగ్ బృందాలు హోమీబాబా హాస్పిటల్ సొంతం.

కేన్సర్ పేషెంట్లకు ప్రాణాధారమే...

బోన్ మ్యారో ట్రాన్స్‌ప్లాంటేషన్ రక్త సంబంధ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు (లుకేమియా, లింఫోమా, ఆప్లాస్టిక్ అనీమియా, తలసేమియా)వంటి వాటికి ప్రాణాధారంగా ఉంటుంది. విశాఖలోని హెచ్‌బిసిహెచ్‌ఆర్‌సి డైరెక్టర్ ఉమేష్ మహంత్‌షెట్టి ఈ యూనిట్‌ను ప్రారంభించి సరిగ్గా బుధవారం నాటికి ఏడాదైన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ 'బోన్ మ్యారో

మిగతా 2లో..

మినిమం టైం స్కేలు అమలు చేయాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి విలీన పంచాయతీ కాంట్రాక్టు కార్మికులకు మినిమం టైం స్కేల్ అమలు చేయాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) గౌరవ అధ్యక్షులు పి.వెంకటరెడ్డి డిమాండ్‌చేశారు. ఈ మేరకు గుంటూరులో సిడిఎంఎ డాక్టర్ పి.సంపత్ కుమార్‌కు బుధవారం వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో విలీన కాంట్రాక్టు కార్మికులు బి.రాము, శ్రీను, కె..శ్రీను, వెటర్నరీ యూనియన్ నాయకులు ఎస్.శ్రావణ్, ఎం.జనార్ధన్, పి.రాజశేఖర్ పాల్గొన్నారు.

అనంతరం సెక్రటేరియట్‌కు వెళ్లి విలీన పంచాయతీ కాంట్రాక్టు కార్మికుల మినిమం టైం స్కేల్ అమలుపై హైకోర్టు ఆర్డర్‌ను అమలు చేయాలని కోరుతూ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్‌కుమార్‌కు వినతి ఇచ్చినట్లు వెంకటరెడ్డి తెలిపారు. క్లాప్ డ్రైవర్ల పిఎఫ్ క్లెయిమ్‌పై పిఎఫ్ రీజనల్ కమిషనర్ నన్నయ్యను అడిగినట్లు పేర్కొన్నారు. ఏ నెల ఎంత వేతనాలు చెల్లించారు? అన్న వివరాలను సేకరిస్తున్నామని, దాని ప్రకారంగా ఫైనల్ స్టేట్‌మెంట్ తయారు చేస్తున్నామని చెప్పారన్నారు. మధ్యంతరంగా రూ.80 లక్షలు చెల్లించాలని కాంట్రాక్టర్ సునీల్ కుమార్‌రెడ్డిని డిమాండ్ చేయగా చెల్లించారని చెప్పారు. వెటర్నరీ కార్మికుల కేటగిరీలను జివిఎంసి పంపిస్తే పెరిగిన వేతనాలు చెల్లిస్తామని డాక్టర్ బి.సంపత్ కుమార్ హామీ ఇచ్చారని తెలిపారు.

అడ్డగోలుగా జివిఎంసి లీగల్ సెల్ : పాకా

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి లీగల్ సెల్ వ్యవహారం అడ్డగోలుగా జరుగుతోందని, ఇందుకు సంబంధించిన రూల్ ఆఫ్ రిజర్వేషన్ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నప్పటికీ, స్టాండింగ్ కౌన్సిల్‌కు నోటిఫికేషన్ 51వ అజెండా అంశంగా చేర్చడం సరికాదని, ఆ నోటిఫికేషన్ చెల్లదని సీనియర్ న్యాయవాది పాకా సత్యనారాయణ తెలిపారు. విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, జివిఎంసిలో అనేక తప్పిదాలు జరుగుతున్నాయని ఆరోపించారు. స్టాండింగ్ కౌన్సిల్‌కు సంబంధించి జివిఎంసి గత ఏడాది డిసెంబర్ 12వ తేదీన 9241/2007పేరిట జారీచేసిన నోటిఫికేషన్‌లో గ్రాస్ పాయింట్‌ను ఎక్కడా చూపించకుండా కేవలం ఓసి-1, బిసి గ్రూప్ ఎ-1, ఓపెన్ కేటగిరీ ఓసి-1, మళ్లీ ఓపెన్ కేటగిరీ ఓసి-1, ఎకనామికల్లీ వీకర్ సెక్షన్-1, ఓపెన్ కాంపిటేషన్ ఓసి-1, బిసి-1 అని చూపించారని, ఎక్కడా ఎస్సీ కేటగిరీకి చూపించలేదని తెలిపారు. 2022, సెప్టెంబర్ 12న జారీ చేసిన నోటిఫికేషన్‌లో అదే ఆర్‌సి నంబర్ 9241/7 జారీ చేశారని తెలిపారు. అప్పుడు ఇచ్చిన నోటిఫికేషన్‌కు ఇప్పటి నోటిఫికేషన్‌కు పొంతన లేదన్నారు. ఎస్‌సిలకు రిజర్వేషన్ రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ఎస్‌సిలకు ప్రాతినిధ్యం లేకుండా ఇచ్చిన ఈ నోటిఫికేషన్ చెల్లదని పేర్కొన్నారు. దీనిని హైకోర్టులో ఛాలెంజ్ చేశామని, జివిఎంసి కమిషనర్ హైకోర్టును గౌరవించకుండా, మరలా నోటిఫికేషన్ ఇవ్వడం కంటెంట్ ఆఫ్ కోర్టు పరిధిలోకి వస్తుందని తెలిపారు. సమావేశంలో ప్రొఫెసర్ ఎన్ఎడి పాల్, కె.చిన్నారావు, ఎడ్ల నరేష్ కుమార్ పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల రిటైర్డ్ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో విరమణ పొందిన ఉద్యోగస్తులకు అన్యాయం జరుగుతోందని, చాలా సంవత్సరాల నుంచి చట్టబద్ధంగా రావాల్సిన బాకీలు చెల్లించక పోవడం అన్యాయమని ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.కామయ్య ఆవేదన వెలిబుచ్చారు. బుధవారం విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రిటైర్మెంట్ వయస్సు 62 సంవత్సరాలకు పెంచలేదు సరికదా, గత 11 సంవత్సరాలుగా మెడికల్ రీయింబర్స్‌మెంట్ చెల్లించడంలేదన్నారు. హెడ్ ఆఫీస్ లో పని చేసే ఉద్యోగులకు మాత్రమే చెల్లించారన్నారు. ఏడేళ్లుగా ప్రభుత్వం చెల్లించిన డిఎను తమకు ఇవ్వలేదని, జీతం బకాయలు కూడా చెల్లించడం లేదని తెలిపారు. గత ఐదేళ్లుగా రిటైర్ అయిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ అయిన ఇఎల్ చెల్లించలేదని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్.రాంప్రసాద్, పి.శివప్రసాదరావు, బి.ఉమా మహేశ్వరరావు, కె.నాగసేన, ఎన్.అప్పలనాయుడు పాల్గొన్నారు.

జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా 11వ మహాసభను జయప్రదం చేయాలని, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు టి.నూకరాజు, ఉరుకూటి రాజు కోరారు. జోన్ - 3 ముఖ్య కార్యకర్తల, శానిటరీ వర్కర్ల సమావేశం జగదాంబ సిఐటియు ఆఫీసులో బుధవారం నిర్వహించారు. సమావేశంలో వారు మాట్లాడుతూ, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు, డెత్, రిటైర్మెంట్ బిడ్డల ఉపాధి పోస్టుల భర్తీ, 12వ పిఆర్‌సి జిఒ విడుదల తదితర కర్తవ్యాల కృషి కోసం మహాసభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో గొలగాని అప్పారావు, కృష్ణారావు, జెఆర్.నాయుడు, ఎం.ఈశ్వరరావు, నక్క నాగరాజు, ఇ.ఆదినారాయణ, శ్రీను, తదితరు పాల్గొన్నారు.

సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్‌ను పునరుద్ధరించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయీస్ యాక్ట్‌ను పునరుద్ధరించాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కెవిపి చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీశంకర్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మీడియాతో మాట్లాడుతూ, ఎఫ్ఎంఆర్ఎఐ పిలుపుమేరకు నిరసన చేపట్టినట్లు తెలిపారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను రద్దుచేసి, 44 లేబర్ యాక్ట్‌లను పునరుద్దించాలని, మెడికల్ రిప్రజెంటేటివ్స్‌కు నిర్దిష్ట పని విధానం అమలు చేయాలని, గతంలో ఉన్న ట్రిబ్యునల్‌ను కొనసాగించాలని, ప్రభుత్వ హాస్పిటళ్లలో మెడికల్ రిప్రజెంటేటివ్‌లు పనిచేయుటకు అనుమతి ఇవ్వాలని కోరారు. కె.కె.చౌదరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో స్రవంత్, రామారావు, శ్రీనివాస్, వర్మ పాల్గొన్నారు.

'స్నేహ పరస్పర సహకార సంఘంలో అవకతవకలు'

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : విశాఖలోని ది స్నేహ పరస్పర సహకార సంఘంలో అనేక అవకతవకలు జరిగినట్లు గుర్తించామని డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి టి.నందన తెలిపారు. సెక్షన్ 29 (2)ఎపి పరస్పర సహకార సంఘాల చట్టం 1995 ప్రకారం విచారణ జరిగిందని, ఈ సంఘంలో డబ్బు దాచుకున్న మదుపరుల వివరాలు, రావలసిన సొమ్ము ఎంత, బాండు వివరాలను ఈ నెల 21, 22వ తేదీలోగా ద్వారకానగర్ డివిజనల్ సహకార సంఘం కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ఆర్సెలార్ మిట్టల్‌కు అప్పగించే యత్నం

కేంద్ర ప్రభుత్వం కావాలని 2 బ్లాస్ట్‌ఫర్నేస్‌లను మూసివేసి రూ.7 వేల కోట్లు నష్టాలలోకి నెట్టారన్నారు. విశాఖ స్టీల్‌ను ముస్తాబుచేసి ప్రయివేటుకు అప్పగించాలని ప్రయత్నిస్తున్నారన్నారు.

కార్మికులకు జీతాలు గత 10 నెలల నుంచి 25 శాతం డబ్బులు లేవని, ఎందుకు కోతవిధిస్తున్నారని ప్రశ్నించారు. 8 సంవత్సరాలకుగా పైగా వేతన ఒప్పందం చేయలేదన్నారు. ఇంటి అద్దె ఎగనామం పెట్టారని, 16 రెట్లు విద్యుత్ చార్జీలు పెంచి, అనేక కార్మికుల హక్కులు తొలగించి పొగపెట్టి పొమ్మన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. 50 లక్షల టన్నుల సాలీన ఉత్పత్తి చేస్తున్న విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ.11440 కోట్లు అప్పు ఇస్తే కేవలం 50 వేల టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో మూసివేసిన భద్రావతి స్టీల్‌ప్లాంట్ (కర్నాటక) రూ.18000 కోట్లు గ్రాంట్ ఇవ్వడంలో ఏది గొప్పతనం? అని ప్రశ్నించారు. కర్ణాటకలో ఇద్దరు ఎంపీలున్న పార్టీ ఒత్తిడికి కేంద్ర ప్రభుత్వం లొంగి భద్రావతికి రూ.18 వేల కోట్లు నిధులిచ్చిందని, 23 మంది ఎంపీలున్న ఆంధ్రరాష్ట్రం సాధించిన గొప్పతనం ఏమిటని ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఒక సంవత్సరం ముడిఖనిజం కొనడానికి రూ.20 వేల కోట్లు అవుతుందన్నారు. ఒక సంవత్సరానికి చాలినంత మునిఖనిజం కొనడానికి కూడా అప్పు ఇవ్వలేదన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నిజాయతీగా కాపాడ్డానికి కూటమి పాలకులు కృషి చేయాలని కోరారు.

విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు ఏకైక ప్రధాన సమస్య సొంతగనులు సమకూర్చడం అని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ 30 సంవత్సరాల నుండి ఉత్పత్తి చేస్తున్నా సొంతగనులు ఇవ్వకుండా ఆర్సెలార్ మిట్టల్‌కు సొంతగనులు ఇవ్వాలని టిడిపి విశ్వ ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. దేశంలో అన్ని స్టీల్‌ప్లాంట్లకు సొంతగనులున్నా విశాఖ స్టీల్‌కు ఎందుకు ఇవ్వరని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు నిలదీయలేకపోతోందని ప్రశ్నించారు. సొంతగనులుంటే రూ.4 వేల కోట్లు భారం ప్రతి ఏటా తగ్గుతుందన్నారు. దేశంలో సముద్ర తీరంలో ఉన్న ఏకైక స్టీల్‌ప్లాంట్ విశాఖ స్టీల్ ప్లాంట్ అని, 20 వేల ఎకరాల సొంత భూములున్నాయని తెలిపారు. దేశంలోనే అత్యంత ఆధునీకరణమైన స్టీల్‌ప్లాంట్‌ను గతంలో పోస్కో (దక్షిణకొరియా)కు అప్పగించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారన్నారు. టాటా, జిందాల్ స్టీల్‌ప్లాంట్‌లు కూడా చేసిన ఒప్పందాలు విఫలమయ్యాయని తెలిపారు. ఇప్పుడు ఆర్సెలార్ మిట్టల్‌ను కేంద్ర ప్రభుత్వం రంగంలోకి దించుతోందని చెప్పారు. రాష్ట్ర ప్రజానీకం యావత్తు విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవడానికి ముందుకు రావాలని నర్సింగరావు విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కమిటీ కన్వీనర్ ఎస్.జ్యోతీశ్వరరావు, స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి పాల్గొన్నారు.

ప్రాణాలు పోసిన ఆపరేషన్లు

ట్రాన్స్‌ప్లాంట్ శరీరంలో ఆరోగ్యకరమైన రక్తకణాలను తిరిగి ఉత్పత్తి చేసే శక్తిని పునరుద్ధరిస్తుందని, రోగనిరోధక శక్తిని కాపాడుతుందని వెల్లడించారు. అలాగే సాధారణ చికిత్సలు విఫలమైనప్పుడు ఇది ఒక్కటే కచ్చితమైన చికిత్సా మార్గంగా ఉంటుందన్నారు. మామూలుగా అయితే పేద, సామాన్యులకు ఈ వైద్యం అందుబాటులో ఉండడం అసహజమని వైద్యులు వెల్లడించారు. భవిష్యత్తులో ఈ తరహా ట్రాన్స్‌ప్లాంటేషన్, అధునాతన చికిత్సలు ముఖ్యంగా సిఎఆర్-టి (కార్ట్) థెరఫీ ప్రారంభించే ఆలోచన ఉన్నట్లు డాక్టర్ ఉమేష్ తెలిపారు. టాటా మెమోరియల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ సుదీప్ గుప్తా, ఎసిటిఆర్ఇసి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నవీన్ ఖత్రి ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరిగిన ఏడాది వేడుకలో పాల్గొన్నారు. హోమి బాబా యూనిట్‌కు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసిఎల్) సిఎస్ఆర్ కింద రూ.9 కోట్ల విలువలైన డయాగ్నొస్టిక్ పరికరాలను అందజేయడం విశేషం. ఈ సందర్భంగా హెచ్ఆర్ (ఇండియన్ ఆయిల్ డైరెక్టర్) రష్మి గోవిల్ మాట్లాడుతూ దేశంలో కేన్సర్ వేగంగా పెరుగుతున్న ఆరోగ్య సవాళ్లలో ఒకటని, 2025 సంవత్సరం ముగిసే నాటికి 2 కోట్ల కొత్త కేసులు వచ్చే అవకాశం ఉందన్న ఆందోళనను ఆమె వ్యక్తం చేశారు.

22, 23న జోనల్ స్థాయి స్పోర్ట్స్ మీట్

అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్పోర్ట్స్ అధికారి ఎస్.వెంకటేశ్వరరావు, డిఎం అండ్ హెచ్ఒ డాక్టర్ జగదీశ్వరరావు, జోనల్ కమిషనర్ కనకదుర్గ లక్ష్మి, జవహర్ నవోదయ విద్యాలయం ప్రిన్సిపల్ రాజశేఖరరెడ్డి, ఆర్ఐఒ మురళీధరరావు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికేట్స్ పోయినవి

బిటెక్ ఒరిజినల్ సర్టిఫికేట్ (పోవిజినల్)
CMM, Roll No.17K11AO103
మార్కుషీట్ పేరు దుక్క గణేష్,
దుక్కవానిపాలెం, గంభీరం పంచాయతీ,
బోయిపాలెం, ఆనందపురం మండలం,
విశాఖపట్నం వాని డాక్యుమెంట్స్
పోయినవి. తేది.10-08-2025న
ఆనందపురం నుండి విశాఖపట్నం
ఆటోలో వస్తుండగా మార్గమధ్యలో
పోయినవి.
దొరికినవారు సంప్రదించండి.
సెల్ : **96666 36575**

మహారాజశ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ విజయవాడ వారి ముందు
F.A. No. 202/2025

బిట్వీన్ :
ది మేనేజింగ్ డైరెక్టర్, పుర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ ..... అప్పిలెంట్
అండ్
సదు గోపాలకృష్ణ అండ్ 2 అదర్స్ .... రెస్పాండెంట్స్
ఆర్3 : ప్రొప్రయిటర్, పుర్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం. 50-81-26, సీతంపేట మెయిన్‌రోడ్డు, పి & టి కాలనీ (గ్రా, మం), విశాఖపట్నం (అర్బన్), ఎ.పి. - 530013.

పై నెంబరు అప్పీల్ ప్రతివాది నెం. రెస్పాండెంట్ నెం.3 పై రాష్ట్ర వినియోగదారుల వివాదల పరిష్కార కమీషన్, విజయవాడ వారి ఎదుట హాజరు నిమిత్తం ది. 8-9-2025 వాయిదా అయివున్నది. కావున పై ప్రతివాది రెస్పాండెంట్ నెం.3 ది. 8-9-2025న ఉదయం 10-15 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపనలున్న తెలుపు కొనవలెను. లేనియెడల వాదిపై పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

(శ్రీ రాష్ట్ర వినియోగదారుల వివాదాల పరిష్కార కమీషన్, విజయవాడ ఉత్తర్వులననుసరించి)

డి.శ్రీరామ్ పవన్‌కుమార్,
అడ్వకేట్,
డోర్ నెం. 45/4-2/3ఎ, సెకండ్ ఫ్లోర్
ఆర్.కె. ఎన్‌క్లేవ్,శ్యామ్‌నగర్,
లబ్బీపేట, విజయవాడ - 520010,
సిహెచ్ఆర్ లీగల్ అసోసియేట్స్.
సెల్ నెం. **9492941223.**

IN THE HONOURABLE COURT OF THE 1 ADDITIONAL DISTRICT JUDGE AT SRIKAKULAM
M.V.O.P.7/2024

Between:-
Vana Simhadri & Others .....Petitioners
And:-
Kotari Rakeshkumar & 2 Others .....Respondents

To,
R-1: Kotari Rakeshkumar, S/o Gopalarao, aged 33 years/ Rider of motor cycle AP31EF3792, Dhobi line, Kancharapalem, Visakhapatnam
R-2: Kotari Narshkumar, S/o Gopalaraoa, ged 33 years/ Owner of motor cycle Rammurthy pantulupeta, Kancharapalem, visakhapatnam city and district

పై నెంబరు పిటిషన్‌లో మీరు ప్రతివాదులుగా అయి ఉన్నారు. సదరు పిటిషన్‌లో MVOP.No:7/2024లో మీకు నోటీసు అమలు కొరకు **తే 29-8-2025ది వాయిదా అయి ఉన్నది.** కావున ఆ రోజున మీరుగాని, లేదా మీ తరపున న్యాయవాది గారి ద్వారా గాని **ఉదయం గం॥ 10-30ని॥ లకు** పైన తెలిపిన కోర్టువారి ఎదుట హాజరు కావలెను. లేని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

Y.V. RAMANA MURTHY
ADVOCATE,
SRIKAKULAM, CELL: 8886170031.

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.161/2024

Between:
1. Smt. Gottipati Sashikumari
2. Smt. Chintapalli Pushpalatha
(represented by their Power of attorney Holder Gottipati Sudhakar) **... Plaintiffs**
And:
Smt. Gali Nirmala **... Defendant**
To
ప్రతివాది
Smt. Gali Nirmala,
W/o S. Abhishekthraju,
(D/o Gali Sanyasirao), aged 43 years, household duties, residing at D.No.53-17-52/9, Maddilapalem,
Ward No.25, Visakhapatnam.

దావాసమను

పై నెంబరు దావాను వాది రిజిస్ట్రి క్రయ చీటి చేయు నిమిత్తం, రిజిస్ట్రీపురోణి ఆధారంగా మరియు పర్మనెంట్ ఇంజన్‌క్షన్ ఇప్పించకోరి ప్రతివాది పై దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు దావా సమను నిమిత్తం **తే.03-09-2025దీకి వాయిదా** అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో **ఉదయం గం10-30నిలకు** హాజరై ఏమైనా ఆక్షేవణలు ఉన్నచో తెలయుపరచుకోవలెను లేనిచో మీ పరోక్షమందు తీర్మనించడం మగునని ఇందు మూలంగ తెలయపరచడమైనది.

లంక జగన్నాథం,
తేది.19-08-2025 **లంక పార్వతీశ్వర్**
అనకాపల్లి **అడ్వకేట్లు,అనకాపల్లి**

మహారాజశ్రీ అనకాపల్లి 2వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
I.A.275/2024 IN O.S.161/2024

Between:
1. Smt. Gottipati Sashikumari
2. Smt. Chintapalli Pushpalatha
(represented by their Power of attorney Holder Gottipati Sudhakar) **... Petitioners**
And:
Smt. Gali Nirmala **...Respondent**
To
RESPONDENT
Smt. Gali Nirmala,
W/o S. Abhishekthraju,
(D/o Gali Sanyasirao), aged 43 years, household duties, residing at D.No.53-17-52/9, Maddilapalem,
Ward No.25, Visakhapatnam.

I.A.NOTICE

పై నెంబరు I.A. ను రెస్పాండెంట్స్ వాది ప్లేయింట్ 'A' SCHEDULE ఆస్తి జోలికి రాకుండా టెంపరరి ఇంజన్‌క్షన్ ఇప్పించకోరి ప్రతివాది/రెస్పాండెంట్స్ దాఖలు చేసియుంటిరి. కాగా పై నెంబరు దావాలో రెస్పాండెంట్ అయిన మీకు నోటీసు నిమిత్తం **తే.03-09-2025దీకి వాయిదా** అయివున్నది. కావున మీరు సదరు తేదిన మీరు గాని మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టులో **ఉదయం గం 10-30 ని లకు** హాజరై ఏమైనా ఆక్షేవణలు ఉన్నచో తెలయుపరచు కోవలెను లేనిచో మీ వరోక్షమందు తీర్మనించడం మగునని ఇందు మూలంగ తెలయపరచడమైనది.

లంక జగన్నాథం,
తేది.19-08-2025 **లంక పార్వతీశ్వర్**
అనకాపల్లి **అడ్వకేట్లు,అనకాపల్లి**

నిరసన కారులతో మాట్లాడుతున్న ఎస్ఐ, పోలీసులు

న్యాయ పరిహారం చెల్లించకుంటే భూములిచ్చేందుకు ససేమిరా..

- బలవంతపు భూసేకరణపై నిర్వాసితుల నిరసన
- సిపిఎం ఆధ్వర్యాన భూముల్లోనే వంటావార్పు

ప్రజాశక్తి -పద్మనాభం: నిర్వాసితు రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా, గ్రామసభ ఆమోదం లేకుండా, నష్టపోతున్న భూములు, ఆస్తులకు న్యాయమైన పరిహారం ఇవ్వకుండా భూములను లాక్కోవాలని చూస్తే ఎట్టిపరిస్థితుల్లోనూ సహించబోమని బాధితులు స్పష్టం చేశారు. బుధవారం మండలంలోని కృష్ణాపురం గ్రామంలో భూసేకరణ ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యంలో వంటావార్పు నిరసన చేపట్టారు. పోలీసులు, రెవెన్యూ అధికారులు వచ్చి, నిరసనను విరమించాలని కోరినా ససేమిరా అంటూ ఒప్పుకోలేదు.

మండలంలోని కృష్ణాపురం గ్రామంలో సర్వే నెంబరు 88, 93లలో 66 ఎకరాల్లో బలవంతపు భూసేకరణపై నిర్వాసిత రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆందోళనకు సంఘీభావం తెలిపి పాల్గొన్న సిపిఎం భీమిలి డివిజన్ కార్యదర్శి ఆర్ఎన్ఎన్.మూర్తి మాట్లాడుతూ, ఆరేడు దశాబ్దాలుగా తాతల నాటినుంచి స్వానుభవంలో ఉండి, తోటలపెంపకం, పంటలను సాగుచేస్తూ జీవనోపాధి పొందుతున్న భూములను రైతులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా లాక్కోవడంపై మండిపడ్డారు. భూసేకరణకు ప్రతిపాదించిన భూములపై గ్రామసభ ద్వారా రైతుల ఆమోదం పొందడంతోపాటు ప్రస్తుతం భూముల మార్కెట్ ధరకు రెండున్నర రెట్లు పరిహారం, అందులోని చెట్లు, ఇతర ఆస్తులకు న్యాయ పరిహారం చెల్లించిన తర్వాతే భూములిస్తామన్నారు.

దీనిపై స్పందించిన రెవెన్యూ అధికారులు వారం రోజుల్లో గ్రామసభ నిర్వహించి రైతుల డిమాండ్లను పరిగణనలోకి తీసుకుని భూసేకరణపై ముందుకెళతా మన్నారు. వంటవార్పు టెంట్‌ను ఎత్తేయాలని డిప్యూటీ తహశీల్దార్ చంద్రశేఖర్, ఎంఆర్ఐ శ్యామల సూచించగా, ఆందోళనకారులు ససేమిరా అంటూ నిరాకరించారు. తమకు న్యాయం జరిగే వరకు ఆందోళన విరమించేది లేదని, అవసరమైతే న్యాయ పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. భూసేకరణకు సంబంధించి ఎటువంటి ప్రక్రియ జరగకుండా, కొందరు రైతుల భూముల్లోని చెట్లను తొలగించడంపై మండిపడ్డారు. పద్మనాభం ఎస్ఐ జి.సురేష్, హెచ్‌సి అప్పలరాజు ఆధ్వర్యంలో పోలీసులు భద్రత చేపట్టగా, నిర్వాసిత రైతులు నారాయణరావు, రాంబాబు, అప్పలరాజు, అప్పలనాయుడు, చంటి పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాలకు అనుమతి తప్పని సరి

ప్రజాశక్తి -భీమునిపట్నం : వినాయక చవితి ఉత్సవాలకు అనుమతులు తప్పనిసరి అని స్థానిక సిఐ బి తిరుమలరావు స్పష్టం చేశారు. పూజాది కార్యక్రమాలు తొమ్మిది రోజులకు మించిచేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. పూజలు పేరిట టిక్కెట్లు పెట్టి డబ్బులు వసూలు చేస్తే ఉపేక్షించేది లేదన్నారు.చవితి మండపాల్లో డిజె సౌండ్ నిషేధమన్నారు. నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత బాగ్చి ఆదేశాల మేరకు వేదిక ప్రోగ్రాంల ఏర్పాటుకు అనుమతులు లేవన్నారు. సాధారణ శబ్దం వచ్చిన చిన్నపాటి మైక్ సెట్ మాత్రమే వినాయక చవితి పందిరి వద్ద పెట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

నేడు వాణిజ్య సముదాయం ప్రారంభం

ప్రజాశక్తి- భీమునిపట్నం : స్థానిక మెయిన్ రోడ్డులో జివిఎంసి నిధులు రూ.2.59 కోట్లతో నిర్మించిన వాణిజ్య సముదాయాన్ని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు గురువారం ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ వర్గాలు ప్రకటనలో తెలిపాయి.11 దుకాణాలతో నిర్మించిన వాణిజ్య సముదాయం వెనుక వెనుక అదనంగా చెరో 14 చొప్పున కాయగూరలు, చేపల షాపులు నిర్మించారు.

పార్టీ బలోపేతమే లక్ష్యం

ప్రజాశక్తి- ఆనందపురం : మండలంలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలని పార్టీశ్రేణులు నిర్ణయించాయి. బుధవారం బోనీ, పీకేరు, శిర్లపాలెం, ముకుందపురం, చందక గొట్టిపల్లి, కుసులవాడ పంచాయతీల ముఖ్య నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈనెల 30న విశాఖలో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బహిరంగసభ నాటికి గ్రామస్థాయిలో పార్టీని విస్తరించి, బలోపేతం చేసే చర్యలు చేపట్టారు చంద్రబాబు నేతృత్వంలో కూటమి పాలనలో గ్రామాభివృద్ధికి పవన్‌కల్యాణ్ విశేషకృషి చేస్తున్నారని, ఆయనకు తోడ్పాటు ఇవ్వాలన్నారు. పనిచేసే వారికి పార్టీలో గుర్తింపు ఉంటుందన్నారు. ప్రధాన కార్యదర్శి మూర్తి, ఉపాధ్యక్షులు గోవిందబాలు, పిఎసిఎస్ చైర్మన్ నాగరాజు, జాన కృష్ణ, ఆదినారాయణ, శంకర్, భార్గవ్, హేమంత్, బంగార్రాజు, రాజు, శ్రీను పాల్గొన్నారు.

రౌడీషీటర్ల ఇళ్లల్లో తనిఖీలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : విశాఖ నగరంలో రెండ్రోజుల క్రితం చోటుచేసుకున్న కాల్పుల ఘటన నేపథ్యంలో రౌడీ షీటర్లు, అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లల్లో సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్జీ ఆదేశాల మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని పలువురు రౌడీషీటర్ల ఇళ్లల్లో బుధవారం పోలీసులు తనిఖీలు చేపట్టారు. సిఐ బి.తిరుమలరావు తెలిపిన వివరాలివి.

జివిఎంసినాలుగోవార్డు చేపలుప్పాడ పరిధి దిబ్బడిపాలెంలో రౌడీషీటర్ పి.కరుణ ఇంట్లో ఎస్ఐ రాధాకృష్ణ ఆధ్వర్యంలో పోలీసుల తనిఖీల్లో కిలోన్నర గంజాయితోపాటు రెండు కత్తులు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. రౌడీషీటర్ కరుణను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించామని వివరించారు.

'నులిపురుగుల' నివారణ విజయవంతం

ప్రజాశక్తి- సీతమ్మధార: విశాఖ జిల్లాలో నులిపురుగుల నివారణ కార్యక్రమం సంపూర్ణ విజయవంతమైందని, 99.86శాతం మంది 19ఏళ్లలోపు వారికి అల్బెండజోల్ మాత్రలు మింగించామని డిఎంహెచ్ఒ డాక్టర్ పి.జగదీశ్వరరావు అన్నారు. బుధవారం భానోజీనగర్ యుపిహెచ్‌సి పరిధిలోని బర్మా క్యాంపు, జైభారత్ నగర్ అంగన్వాడీ కేంద్రాలోల జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం మ్యాప్అప్ ప్రోగ్రాంలో పాల్గొన్నారు. ఆయా కేంద్రాల పరిధిలోని 18 మంది చిన్నారుల్లో 16మందికి ఈనెల.12న అల్బెండజోల్ మాత్రలను స్థానిక సిబ్బంది మింగించగా, బుధవారం మిగిలిన ఇద్దరికి డిఎంహెచ్ఒ స్వయంగా మాత్రలు అందించి శతశాతం పూర్తి చేశారు.

విశాఖపట్నం జిల్లాలో ఏడాది నుంచి 19ఏళ్లలోపు 5,15,264 మంది బాల బాలికలు ఉండగా, ఇప్పటివరకు 5,14,544 మందికి ఆల్బెండజోల్ మాత్రలను వేయించామని, మ్యాప్అప్‌లో 1.87శాతం మంది పిల్లలతో మాత్రలు మింగించి 99.86శాతం పూర్తిచేశామని డిఎంహెచ్ఒ వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎం డిపిఎంఒ డాక్టర్ బి.ఉమావతి, డెమో బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పిల్లలతో మాత్రలు మింగిస్తున్న డిఎంహెచ్ఒ

అబాకస్ పోటీల్లో భాష్యం విద్యార్థుల సత్తా

ఛాంపియన్ హేమానిక, రన్నరప్ దుశ్వంత్‌లను సత్కరిస్తున్న ప్రిన్సిపల్ రాఘవరావు, హెచ్ఎం శిరీష

ప్రజాశక్తి- పెందుర్తి : తెలంగాణలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో యూనివర్సల్ కాన్సెప్ట్ ఆఫ్ ద మెంటల్ అర్థమెటిక్ సిస్టం సంస్థ ఆధ్వర్యంలో జాతీయస్థాయి అబాకస్ పోటీల్లో జివిఎంసి 94వ వార్డు రవినగర్ భాష్యం పాఠశాల విద్యార్థులు సత్తాచాటారని ప్రిన్సిపల్ రాఘవరావు, హెచ్ఎం శిరీష తెలిపారు.. దేశవ్యాప్తంగా 24 రాష్ట్రాల నుండి ఐదు నుండి 13ఏళ్లలోపు ఆరు వేలమంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొనగా, రవినగర్ భాష్యం పాఠశాల మూడో తరగతి విద్యార్థి హేమానిక సింగ్ ఛాంపియన్‌గా నిలవగా, దుశ్వంత్ తర్డ్ రన్నరప్‌గా నిలిచారన్నారు. కూడిక, తీసివేత, భాగాహారం, గుణకారం వంటి 200 సమస్యలను ఎనిమిది నిమిషాల్లో పరిష్కరించడం ద్వారా తమ సత్తాను చాటారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను భాష్యం యాజమాన్యం అభినందించింది.

వినూత్న రీతిలో అధ్యాపకుల నిరసన

ప్రజాశక్తి- భీమునిపట్నం : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది బుధవారం కళాశాల ఎదుట నల్ల బ్యాడ్జీలతో నోటికి చేతులు అడ్డం పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బదిలీలను వెంటనే చేపట్టాలని, జిఒ 42 రద్దు, ఐఆర్ ప్రకటన, ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ, యుజిసి నిబంధనలకు లోబడి అధ్యాపకుల రీ డిజిగ్నేషన్ వంటి డిమాండ్లను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయాడిమాండ్ల సాధనకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఈనెల 18 నుంచి 29కి వాయిదాపడిన ధర్నాను జయప్రదం చేయాలని జిసిజిటిఎ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ విష్ణుమూర్తి తెలిపారు

ఆరిలోవ రైతుబజార్‌కు రహదారి సౌకర్యం

ప్రజాశక్తి - ఆరిలోవ: ఆరిలోవలో కొత్తగా నిర్మించిన రైతుబజార్‌కు ఎట్టకేలకు రోడ్డు సౌకర్యం కల్పించారు. సరైన రహదారి లేకపోవడంతో రైతుబజార్ నిర్మాణం పూర్తయినా ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వచ్చింది. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు పలు మార్లు విషయం సంబంధిత అధికారులకు, మంత్రికి విన్నవించడంతో ఎట్టకేలకు మట్టితో శాశ్వత రోడ్డు వేసారు. దీంతో రైతుబజార్ అందుబాటులోకి వస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇంకా రోడ్డుకు ఒక వైపు అనధికారికంగా చేపలు అమ్మే స్టాల్స్, బడ్డీలు ఉండడంతో ప్రస్తుతం రహదారి సరిపోక పోవచ్చని, వాహనదారులకు ఇబ్బందులు ఉంటాయని భావిస్తున్నారు.

నేరాలు ఘోరాలు

వివాహితపై అత్యాచారం

- పోలీసుల అదుపులో నిందితులు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం మూలకు ద్దు గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న వివాహితపై అదే గ్రామానికి చెందిన రామకృష్ణ అత్యాచారానికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.సిఐ బి తిరుమలరావు కథనం ప్రకారం, మూలకుద్దు గ్రామానికి చెందిన కె.రామకృష్ణ అదే గ్రామానికి చెందిన వివాహితపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అతనికి వి.శ్రీను సహకరించాడు.బాధితురాలి ఫిర్యాదు మేరకు ఇద్దరినీ బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలిని వైద్య పరీక్షల నిమిత్తం కెజిహెచ్‌కు తరలించారు. కొద్ది రోజుల క్రితం జరిగిన ఈ అత్యాచార ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సిఐ తిరుమలరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వేర్వేరు చోరీ కేసుల్లో నిందితుల అరెస్టు

ప్రజాశక్తి-చోడవరం : మండలంలోని తిమ్మనపాలెం గ్రామంలో వరుస చోరీలకు పాల్పడిన అదే గ్రామానికి చెందిన కన్నూరు విష్ణుమూర్తిని పోలీసులు అరెస్టు చేశారు. ఆయన వద్ద నుండి నాలుగున్నర తులాల బంగారం స్వాధీనం చేసుకున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం అనకాపల్లి డిఎస్‌పి శ్రావణి మీడియాతో మాట్లాడుతూ,. తిమ్మనపాలెంలో ఈ నెల 7 నుండి 18 వరకు వరుసగా ఐదు ఇళ్లలో విష్ణుమూర్తి దొంగతనాలకు పాల్పడ్డాడు. విష్ణుమూర్తి పదవ తరగతి వరకు చదువుకొని చదువు మానేసి పరవాడలోని ఓ కంపెనీలో హెల్పర్‌గా చేస్తూ చెడు వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతున్నాడని డిఎస్‌పి తెలిపారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చగా, రిమాండ్ విధించారు. స్థానిక సీఐ అప్పలరాజు, ఎస్ఐ నాగ కార్తీక్, జోగారావు పాల్గొన్నారు.

ఎంవిపి.కాలనీ : పేద వాల్తేరు జంక్షన్లో ఈనెల 17న సాయంత్రం బంగారం దొంగతనం కేసును ఎంవిపి క్రైమ్ పోలీసులు ఛేదించారు. బుధవారం ఎంవిపి క్రైమ్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశంలో ద్వారకా సబ్‌డివిజన్ క్రైమ్ సిఐ వి.చక్రధరరావు వివరాలను వెల్లడించారు. మాస్కు ధరించిన గుర్తుతెలియని మహిళ ఇంటిలోకి ప్రవేశించి తన తల్లి కళ్లలో కారం జల్లి చేతికి ఉన్న రెండు గాజులు లాక్కొని పారిపోయిందని పెద్ద వాల్తేరు ఐసిఐసిఐ బ్యాంక్ పక్కన నివసించే వీర వెంకట సత్యనారాయణ వర్మ ఫిర్యాదుచేశారు. సిఐ వి.చక్రధరరావు నేతృత్వంలో ఎంవిపి పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్ఐ టి.రవికుమార్, సిబ్బంది సంఘటన ప్రాంతంలో సిసి టివి పుటేజీ పరిశీలించారు. బాధితురాలికి కేర్ టేకర్‌గా ఉన్న పద్మ చోరీకి పాల్పడినట్లు గుర్తించి, విచారించగా నేరాన్ని అంగీకరించింది. చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని, నిందితురాలిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - ఆరిలోవ : హనుమంతువాక నుంచి అడివివరం వెళ్ళే బిఆర్‌టిఎస్ రహదారి సర్వీసు రోడ్డులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం ఇసుకతోట ప్రాంతానికి చెందిన బోయి రమణ దారపాలెం నుంచి బైక్‌పై హనుమంతువాక వైపు వస్తుండగా వాణిజ్య పన్నుల కార్యాలయం ఎదురుగా సర్వీసు రోడ్డులో ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీకొట్టింది. దీంతో బైకిస్ట్ రమణ కాలు నుజ్జునుజ్జయ్యింది. బొటనవేలు తెగిపడింది. తలకు కూడా గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు.

ముగ్గురు విద్యార్థులకు గాయాలు

ప్రజాశక్తి - ఆనందపురం : మండలంలోని గంభీరం ఆర్‌టిఒ కార్యాలయం రోడు సమీపంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థులు, వాహన డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గంభీరం శ్రీకన్య ఫంక్షన్ హాల్‌లో బంటుపల్లి కల్లాలలో ఉన్న వివేకానంద జూనియర్ కళాశాల ఫ్రెషర్స్‌డే కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, బైక్‌పై ఉత్సాహంగా తిరిగొస్తూ, రోడ్డు పక్కన ఆగిఉన్న బొలెరో వ్యాన్ డ్రైవర్ సుమన్‌ను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో సుమన్ కాలు విరిగిపోవడంతో తీవ్రగాయాలుకాగా, బైక్‌పై వస్తున్న ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలైన వ్యాన్ డ్రైవర్ సుమన్, నగరంలోనిచిన్నబజారులో నగేష్ ఈవెంట్స్‌లో పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఘటనపై గాయపడిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమం నిర్వహించేటప్పుడు విద్యార్థుల భద్రతను నిర్లక్ష్యంగా వదిలేశారనే ఆరోపణలున్నాయి. ఘటనపై ఆనందపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పెన్షన్ చట్ట సవరణ వద్దు

● సెంట్రల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్

చంద్రశేఖర్‌ను అభినందిస్తున్న పెన్షనర్లు

ప్రజాశక్తి -కరాస : కేంద్ర ప్రభుత్వం నిరంకుశ విధానాల ద్వారా పెన్షనర్స్‌కు 8వ పేకమిషన్‌లో తీవ్రమైన అన్యాయం చేయాలని చూస్తోందని అల్ ఇండియా సెంట్రల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ విమర్శించారు. దుర్మార్గమైన పెన్షన్ చట్ట సవరణను విరమించుకోవాలని, దాన్ని ఏ ఎటువంటి పరిస్థితుల్లోనూ అమలు కానీయబోమని స్పష్టం చేశారు. బుధవారం ఎన్ఎడి హమ్మి భవనంలో ఆల్ సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ పెన్షనర్స్ అసోసియేషన్ సంఘం నెలవారి సభ్య సమావేశంలో మాట్లాడారు. పెన్షన్ అనేది భిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అయిన దాన్ని పరిరక్షించుకునేందుకు ఎంతటి పోరాటానికైన వెనకాడేది లేదన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ కోఆర్డినేషన్ కన్వీనర్ రెడ్డి వెంకటరావు మాట్లాడుతూ, కార్పొరేట్లకు లక్షల కోట్లు రాయితీలిచ్చే మోడీ సర్కార్, పెన్షనర్స్ కడుపు కొట్టే ప్రయత్నం చేస్తోందని, దీన్ని దేశవ్యాప్త ఆందోళనతో కేంద్ర ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. సిజిహెచ్ఎస్ ఆరోగ్య పథకం అమలులో జాప్యం, ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని సిజిహెచ్ఎస్ అడ్వజరీ కమిటీ మాజీ సభ్యులు వివరించారు. తర్వాత ఎన్నారై హాస్పిటల్ ఎండి డాక్టర్ టి.శ్రావణి వయోవృద్ధులకు ఆరోగ్య సూచనలు చేశారు. వయసు రీత్యా వచ్చే వ్యాధులు, నివారణోపాయాలపై అవగాహన కల్పించారు. 8వ పే కమిషన్ చేపట్టే పెన్షన్ సవరణలపై న్యాయపోరాటానికి లీగల్ ఫండ్ సేకరణ పిలుపునకు స్పందించి నావల్ డాక్ యార్డ్ ఎలక్ట్రికల్ డిపార్టుమెంటు పెన్షనర్స్ అసోసియేషన్ రూ.20వేలు విరాళం అందజేసింది. పెన్షనర్స్ అసోసియేషన్ కోశాధికారి గోపాలకృష్ణకు నేవల్ అసోసియేషన్ కమిటీ ప్రతినిధులు పాపారావు.. శ్యామ్, దత్తు, గంగాధర్, ఎంఆర్‌కె రాజు విరాళం అందజేశారు. వయోభారాన్ని లెక్క చేయకుండా అనేక మంది సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు

పోర్టును సందర్శించిన రష్యన్ బృందం

పోర్టును సందర్శిస్తున్న రష్యన్ బృందం ప్రతినిధులు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : ప్రభుత్వ, విద్యా రంగం ప్రయివేట్ పరిశ్రమల ప్రతినిధులతో కూడిన 14 మంది రష్యన్ బృందం బుధవారం విశాఖపట్నం పోర్టు అథారిటీని సందర్శించింది. ఈ బృందానికి పోర్టు అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ బృందం సందర్శన ప్రధాన ఉద్దేశం విద్య, శిక్షణ, పరిశ్రమ రంగాలలో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించడం, భారతీయ నైపుణ్య కార్మికులు రష్యాకు వెళ్లడానికి అనుకూలమైన అవకాశాలను కల్పించడంగా ఉన్నట్లు పోర్టు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా పోర్టు అధికారులు పోర్టులోని మౌలిక వసతులు, సరుకు నిర్వహణ సామర్థ్యాలు, ఆధునీకరణ, యాంత్రీకరణ చర్యలు, కవర్డ్ స్టోరేజ్ సదుపాయాలు, సౌర శక్తి వినియోగం, పారిశ్రామిక అవసరాల కోసం మలిన జల శుద్ధి (ఎస్‌టిపి) ప్లాంట్లు వంటి అంశాలను వివరించారు. విశాఖపట్నం పోర్టు ద్వారా దిగుమతి- ఎగుమతి వాణిజ్యాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు.

పారా వాలీబాల్ ప్రపంచ కప్ పోటీలకు ఇద్దరు ఏపి క్రీడాకారుల ఎంపిక

మీడియాతో మాట్లాడుతున్న శివదత్

ప్రజాశక్తి- సీతమ్మధార: అమెరికాలో అక్టోబర్ 12 నుంచి 18 వరకు జరగనున్న అంతర్జాతీయ పారా వాలీబాల్ వరల్డ్ కప్ పోటీలకు రాష్ట్రానికి చెందిన ఇద్దరు వికలాంగ క్రీడాకారులు అన్నం గణేష్, వేల్పుల విజయకుమార్ ఎంపికైనట్లు ఏపి పారా వాలీబాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బోడపాటి శివదత్ వెల్లడించారు. బుధవారం నగరంలోని పౌర గ్రంథాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ, సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో అద్భుతమైన ఆటతీరు ప్రదర్శించి ప్రపంచ పోటీలకు ఎంపికయ్యారన్నారు.గతంలో పారా వాలీబాల్ పోటీలకు విజయనగరంవికలాంగ క్రీడాకారిణి బి.వరలక్ష్మి పాల్గొన్నా రన్నారు. అసోసియేషన్ కోశాధికారి జంపా నాగ సంతోష్ రావు, డైరెక్టర్లు దుండంగి స్వరూప్, చుక్కా గణేష్ పాల్గొన్నారు.

సామాజిక భద్రతా పథకాలపై అవగాహన

పథకాలపై అవగాహన కల్పిస్తున్న బిఐఎ జిఎం కుమార్

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం జోన్ ఆధ్వర్యాన కుంద్రమ్ గ్రామంలో ఈ నెల 19న ఆర్థిక సమావేశం సాచురేషన్ ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు బ్యాంకు జిఎం బి.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ప్రచారం ద్వారా సామాజిక భద్రతా పథకాలు పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, ఎపివైతో పాటు రీకెవైసి గురించి అవగాహన కల్పించినట్లు తెలిపారు. రీఈకెవైసి ప్రాముఖ్యత, లాభాలపై దృష్టి సారించి, ఆర్థిక సమావేశ పథకాలను వివరించారు. అనంతరం ఆ గ్రామం లో రీ-కెవైసి -750, పిఎంఎస్‌బివై 820, పిఎంజెజేబివై 210, ఎపివై 65 నమోదు చేశారు. గ్రామ సర్పంచ్, 300 మంది గ్రామస్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెడ్ఎం నికేష్ కుమార్ సిన్హా, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్.సీతారాం పాల్గొన్నారు.

చరిత్రకు ఆనవాళ్లు ఛాయాచిత్రాలు

● ఫొటో ఎగ్జిబిషన్ సందర్శనలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

ఫొటో ఎగ్జిబిషన్ తిలకిస్తున్న ఎమ్మెల్యే పల్లా

ప్రజాశక్తి - ఎంవిపి కాలనీ : చరిత్రకు ఆనవాళ్లను కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నంలో ఫొటోగ్రాఫర్ల కృషి ఎంతో ఉందని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైజాగ్ ఫొటో జర్నలిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యాన బుధవారం బీచ్ రోడ్‌లోని విశాఖ మ్యూజియంలో ఛాయా చిత్ర ప్రదర్శన రెండో రోజు కార్యక్రమానికి ఆయన హాజరై ఛాయాచిత్రాలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చరిత్రను కళ్లకు కట్టినట్లుగా చూపించిన ఫొటోగ్రాఫర్లు అభినందనీయులన్నారు. మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఎగ్జిబిషన్లో ప్రదర్శించిన ఛాయాచిత్రాలు చూస్తుంటే ఆయా సంఘటన జరిగినప్పుడు ఫొటోగ్రాఫర్ల చాకచక్యాన్ని గుర్తించవచ్చునని తెలిపారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ మాట్లాడుతూ ఈ ఛాయాచిత్రాలన్నీ ఒక ఆర్ట్ మాదిరిగా ఉన్నాయ న్నారు. ఎమ్మెల్యే గణబాబు, మాజీ మంత్రి సినీనటి ఆర్కే రోజా, సిపిఎం సీనియర్ నాయకులు సిహెచ్. నర్సింగరావు పరిశీలించారు. వైజాగ్ ఫొటో జర్నలిస్టుల అధ్యక్షుడు వై.రామకృష్ణ, కార్యదర్శి ఎమ్‌డి నవాజ్, కోశాధికారి ఎ.శరత్‌కుమార్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న కళా ప్రదర్శనలు

నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్న కళాకారులు

ప్రజాశక్తి - గాజువాక : ప్రజాశక్తి విశాఖ ఎడిషన్ కార్యాలయ నవీకరణ, నూతన యంత్రాల ప్రారంభోత్సవం, పత్రిక 45వ వార్షికోత్సవ సంబరాల్లో భాగంగా బుధవారం ఎడిషన్ కేంద్రంలో తలపెట్టిన చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. వడ్లపూడికి చెందిన ఈష, ప్రియాంశి కృష్ణలీల నృత్య రూపకంలో చక్కని అభినయం కనబరిచారు. బాంధవ్య 'కొలువైతివ రంగస్వామి' ప్రదర్శన, వెన్నెల, పర్ణిక వినాయక స్తుతి నృత్యాలతో మెప్పించారు. వీరంతా యువ నృత్యకారిణి, నాట్య రవళి అముక్త మాల్యద వద్ద శిక్షణ పొందారు. వారి ప్రతిభను ప్రజాశక్తి జిల్లా సమన్వయ కమిటీ సభ్యులు కె.అప్పలనాయుడు, వై.సత్యనారాయణ, ఎస్.రాజేష్ రెడ్డి, టి.అప్పలరాజు మెచ్చుకుని భవిష్యత్తులో మరిన్ని మంచి కళా ప్రదర్శనలిచ్చి నాట్యరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం నృత్య శిక్షకురాలు అముక్త మాల్యదకు జ్ఞాపిక అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నృత్య శిక్షకురాలు అముక్త మాల్యదకు జ్ఞాపిక అందజేస్తున్న ప్రజాశక్తి బృందం

విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి -గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సెయిల్ లో విలీనం చేయాలని ఐద్వా స్టీల్ జోన్ అధ్యక్ష కార్యదర్శులు కె.వరలక్ష్మి, కె.వేణు డిమాండ్ చేశారు. ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే, స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయబోమని ఎన్నికల ముందు వాగ్దానమిచ్చి, అధికారంలోకి మాటమార్చడం దుర్మార్గమన్నారు. ఒక్కటొక్కటిగా అన్ని విభాగాలను ప్రైవేటుపరం చేస్తున్నారని ఆక్షేపించారు. దీనిపై టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అభివృద్ధి కోసమే వివిధ విభాగాలను ప్రైవేటుపరం చేస్తామని చెప్పడం మోసపూరితం, నయవంచన అని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు చర్యలు చేపట్టాలని, తొలగించిన కాంట్రాక్టు కార్మికులను విధుల్లోకి తీసుకోవడంతోపాటు విశాఖ ఉక్కుకు సొంత గనుల కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఇఒఐని తక్షణమే రద్దు చేయాలి

ప్రజాశక్తి -గాజువాక : కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇఒఐని తక్షణమే రద్దు చేయాలని సిఐటియు గాజువాక జోన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి రమణ, ఆల్ బంగారునాయుడు, జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎం రాంబాబు డిమాండ్ చేశారు. ఇఒఐని గాజువాక సిఐటియు కమిటీ ఖండిస్తున్నట్లు తెలిపారు. 32 మంది ప్రాణ త్యాగాలతో 56 గ్రామాలకు చెందిన ప్రజలు నిర్వాసితులుగా మారి 22వేల ఎకరాలన ఇస్తే స్టీల్‌ప్లాంట్ నిర్మితమైందన్నారు. ప్రభుత్వరంగంలో ఉంటూ, ఈ ప్రాంత అభివృద్ధితోపాటు నిర్వాసితులకు ఉద్యోగ, ఉపాధి వస్తాయన్న ఆశతో అతితక్కువ ధరకు భూములిస్తే, ఇపుడు నిర్వాసితుల ప్రయోజనాలు, ఈ ప్రాంత అభివృద్ధిని గాలికొదిలేసి ఇఒఐ రూపంలో విభాగాలుగా అమ్మేయాలను కోవడం దుర్మార్గమన్నారు. ఏళ్లగడిచినా ఇంకా 8500 మంది నిర్వాసితులు ఉద్యోగ ఉపాధికోసం ఎదురు చూస్తున్నారని, వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడు లక్షల మందికి ఆసరాగా ఉన్న రెండు లక్షల కోట్ల విలువైన స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటుకు ధారాదత్తం చేయడం దుర్మార్గమన్నారు. పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికుల బతుకులు బుగ్గిపాలవుతున్నా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు గాలికొదిలేయడం దుర్మార్గమని మండిపడ్డారు.

పోర్టు ఉద్యోగి ఓంగిరికి సన్మానం

ఓంగిరిని సత్కరిస్తున్న పోర్టు ఉద్యోగులు

ప్రజాశక్తి - విశాఖపట్నం : విశాఖపట్నం పోర్టులో 25 ఏళ్లకు పైగా విధులు నిర్వర్తించి బుధవారం ఉద్యోగ విరమణ పొందిన సిహెచ్.ఓంగిరిని పోర్టు ఉద్యోగులు ఘనంగా సన్మానించారు. ఓంగిరి విపిటిలోని ఎమ్అండ్ ఇఇ డిపార్ట్‌మెంట్‌లో గ్రేడ్ -1 ఫిట్టర్ గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందారు..

బోరు, విద్యుత్ మోటారు ప్రారంభం

విద్యుత్ మోటారు ప్రారంభిస్తున్న మజ్జి వెంకటరావు

ప్రజాశక్తి- ఆనందపురం: మండలంలోని తర్లువాడ పంచాయతీ నగరపాలెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయం వద్ద రూ.రెండు లక్షల ఎంపిపి నిధులతో ఏర్పాటు చేసిన బోరువెల్, విద్యుత్ మోటారు కనెక్షను ఎంపిపి తండ్రి, వైసిపి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేవాలయ నిర్మాణానికి గ్రామస్తులు సహకారం అభినందనీయమని, ప్రజల అవసరాలకు ఎల్లప్పుడూ తోడ్పాటు అందిస్తామన్నారు.కార్యక్రమంలో మరుపిల్లి చిన్నారావు, రాయన రమణ, పిల్లా సూరిబాబు, పిల్లా వెంకట సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు

- నిర్ణీత సమయంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి
- జిల్లా కలెక్టరు విజయకృష్ణన్

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్

ప్రజాశక్తి-అనకాపల్లి : ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి చర్యలు చేపట్టాలని, నిర్ణీత సమయంలో రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టరు విజయకృష్ణన్ రెవిన్యూ, పౌరసరఫరాల శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం పిజిఆర్‌ఎస్‌కు వచ్చే అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి దరఖాస్తులను బియాండ్ ఎస్‌ఎల్‌లో పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం పిజిఆర్‌ఎస్ అర్జీలు, అందరికీ ఇండ్లు, భూముల క్రమబద్ధీకరణ, భూ సర్వే, కోర్టు కేసులు, అన్నదాత సుఖీభవ, రేషన్ పంపిణీ, మ్యుటేషన్లు, ఎపి సేవా సర్వీసులు, నీటితీరువా వసూళ్లు, ఇంటి స్థల దరఖాస్తుల పరిశీలన తదితర అంశాలపై జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణరావుతో కలిసి ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఉప తహసీల్దార్లు, మండల సర్వేయర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ పిజిఆర్‌ఎస్‌లో ప్రజలు అందజేసిన అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఇంటి స్థలం కోసం వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హుల వివరాలు ఆన్లైన్లో అప్లోడ్ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ దరఖాస్తులు పెండింగ్ ఉంటే కారణాలు పరిశీలించి ఆధార్ సీడింగ్ వంటి కార్యక్రమాలను పూర్తి చేసి రైతులకు డబ్బులు పడేవిధంగా చూడాలని కోరారు. భూ సర్వే పూర్తయిన గ్రామాల్లో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీకి అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి మాట్లాడుతూ భూ సర్వే విభాగం అధికారులు లక్ష్యానికి అనుకూలంగా పేర్కొన్న అన్ని గ్రామాల్లో గ్రామ బౌండరీ ఫిక్సేషన్ పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఒ సత్యనారాయణ రావు, కెఆర్‌ఆర్‌సి ప్రత్యేక ఉప కలెక్టర్ ఎస్ సుబ్బులక్ష్మి, జిల్లా పౌర సరఫరాల అధికారి కెఎల్ఎన్.మూర్తి, కలెక్టరేట్ పరిపాలన, భూ పరిపాలన, సమన్వయ విభాగాల పర్యవేక్షకులు పాల్గొన్నారు.

కౌమార దశలో వివాహాలు నిర్మూలించాలి

అనకాపల్లి : కౌమార దశలో వివాహాలు జరగకుండా, కౌమార దశలోగా గర్భం దాల్చకుండా అవగాహన సదస్సులు మండల గ్రామ స్థాయిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన మాసంతపు జిల్లా స్థాయి బాలల సంక్షేమ, రక్షణ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలల సంక్షేమ, రక్షణ కమిటీలను ఏర్పాటు చేసి బాల్య వివాహాలు, బాలలపై లైంగిక వేధింపులు, బాలల అక్రమ రవాణా, బాలకార్మికులు, బాలలతో బిక్షాటన చెయ్యకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి ఎం రమేష్, జెడ్‌పి సిఈఓ నారాయణ మూర్తి, డిఎంహెచ్ఒ హైమావతి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి జి రామారావు, జిల్లా సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు బి రామానందం, మంగవేణి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ వసంతరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్. గోవింద రావు, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి ఎల్ వెంకట రమణ, మహిళా పోలీస్ స్టేషన్ సిహెచ్ శేఖర్రావు పాల్గొన్నారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో యాజమాన్య ప్రతినిధులు

యోగా పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-పాయకరావుపేట : కాకినాడలో జరిగిన సిబిఎస్ఇ సౌత్ జోన్ యోగా పోటీల్లో శ్రీప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు కైవసం చేసుకున్నారు. శ్రీప్రకాష్ విద్యాసంస్థలకు చెందిన చైతన్య సాగర్ నాయుడు, మౌళీశ్వర్, వి.చైతన్య తేజ, ఆశ్రిత్ చరణ్ కుమార్ అండర్-14 బృంద విభాగంలోనూ, చరణ్ కుమార్ అండర్-17 వ్యక్తిగత విభాగంలోనూ, జి.సోమ సూర్య చరణ్, బి. దేవాన్ష్ నాయుడు, పి.సోహన్‌శ్రీ, సిహెచ్.జయదీప్, సిహెచ్.రక్షేత్ బృంద విభాగంలోనూ సెప్టెంబర్ 13 నుండి 16 వరకు హరియాణాలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల యాజమాన్య ప్రతినిధులు తెలిపారు. సాంప్రదాయ ఈవెంట్‌లో జి. సోమ సూర్య చరణ్ బంగారు పతకం, దేవన్ష్ నాయుడు రజత పతకం, సిహెచ్.రాక్షిత్ కాంస్య పతకం, పి.సోహన్‌శ్రీ 4వ స్థానం సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్‌వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్, సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్.మూర్తి, యోగా గురువులు సురేష్, జయంతి, ఉపాధ్యాయులు అభినందించారు·

ఎవరెక్స్ లైసెన్స్ రద్దు చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి-అచ్యుతాపురం : అచ్యుతాపురం సెజ్‌లోని అనుమతి లేకుండా మందులు తయారు చేసిన ఎవరెక్స్ డ్రగ్స్ కంపెనీ లైసెన్స్ శాశ్వతంగా రద్దు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రాము డిమాండ్ చేశారు. డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారుల సోదాల్లో అల్ప్రాజోలం తయారు చేసినట్లు గుర్తించినప్పటికీ, తమకు ఎటువంటి సంబంధం లేదని యాజమాన్యం ప్రకటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అనుమతుల్లేకుండా మత్తు మందు తయారు చేసిన ఎవరెక్స్ యాజమాన్యంపై నాన్ బెయిల్ బుల్ కేసులు నమోదు చేయాలని, మందు ఉత్పత్తిదారులు, విక్రయదారులు, అందుకు సహకరిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రమాదకర మందులు ఉత్పత్తి చేసే ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వ యంత్రాంగం నిఘా ఏర్పాటు చేయాలన్నారు. పారిశ్రామికీకరణ పేరుతో యాజమాన్యాలను ప్రభుత్వం వెనుకేసుకొస్తున్న దుష్ఫలితాలు ఇలా ఉంటాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల భద్రత, రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, అనుమతుల్లేకుండా మందులు తయారు చేస్తున్న యాజమాన్యాల ఉత్పత్తుల లైసెన్సులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

పెద్దేరు వంతెనపై నిలిచిన వాహనాలు

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని వడ్డాది పెద్దేరు నదిపై నిర్మాణం చేసిన డైవర్షన్ వంతెన వరద నీటికి శిథిలమైంది. రోడ్డుకు ఇరువైపులా వేసిన రక్షణ గోడలు పిల్లర్లు సిమెంట్ రోడ్డు ధ్వంసం కావడంతో వాహనాల రాకపోకలు నిలిపివేశారు. గతంలో కూలిపోయిన వంతెన పైనుండే వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు. బుధవారం భారీగా వాహనాల రాకపోకలకు జరగడంతో రద్దీ ఏర్పడింది. బుధవారం రాత్రి వాహనాలు రెండువైపుల బారులు తీరి వాహనాలు నిలిచిపోయాయి.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-చోడవరం : కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ సహకారంతో బుధవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కమిటీ పరీక్షల అనంతరం 65 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. వీరిలో గ్లూకోమా, రెటీనా బారిన పడిన వారు కూడా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధ్యక్షులు కొమ్మిరెడ్డి రాంబాబు, శంకర్ ఫౌండేషన్ డీజీఎం రమేష్, సీఈవో శ్యామ్ కిషోర్ పాల్గొన్నారు.

సిసి రోడ్డు, డ్రెయినేజీ పనులు ప్రారంభం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియం నుండి ఏడి స్కూల్ వరకు సిసి డ్రైనేజ్, రోడ్డు నిర్మాణ పనులు బుధవారం చేపట్టారు. స్థానిక నూకాలమ్మ దేవాలయ పరిసర ప్రాంతంలో మురుగునీరు రోడ్లపై ప్రవహించి వాహనదారులకు, స్థానికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో జనసేన, టిడిపి నియోజకవర్గం ఇన్‌ఛార్జులు భీమరశెట్టి రాంకీ, పీలా గోవింద సత్యనారాయణ ద్వారా స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామదృష్ణ దష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించారు.

పంట పొలాలు పరిశీలన

ప్రజాశక్తి-దేవరాపల్లి : ఇటీవల వర్షాల ధాటికి నీటమునిగిన వరి, చెరుకు పంటల పరిస్థితిని పరిశీలించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు, చెరుకు పరిశోధన కేంద్ర నిపుణులు మంగళవారం దేవరాపల్లి మండలంలోని చిననందిపల్లి, కాశీపురం, పెదనందిపల్లి గ్రామాలను సందర్శించారు. మండల వ్యవసాయ అధికారిణి ఎల్.వై. కాంతమ్మ, నిపుణుల బృందం సభ్యులు డాక్టర్ అదిలక్ష్మి, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ ఉమామహేశ్వరరావు రైతులతో ముఖాముఖి జరిపారు. వరి పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, నీరు తగ్గిన తరువాత ఒక ఎకరానికి 20 కేజీల యూరియా, 20 కేజీల పొటాష్ వేయాలని సూచించారు.

కశింకోట : మండలంలోని గొబ్బూరు, చింతలపాలెం, ఉగ్గనిపాలెం, తాళ్ళపాలెంలో వర్షాలకు నీరు చేరి నష్టం జరుగుతున్న వరి, చెరుకు పంటలను వ్యవసాయ శాస్త్రవేత్తలు కెవి.రమణమూర్తి, రాజ్‌కుమార్, పివి.పద్మావతి బుధవారం పరిశీలించి పలు సూచనలు అందించారు. వరి ఆకుమడిలో పొడి తెగులు నివారణ చర్యలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎడిఏ సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.స్వప్న, రైతులు పాల్గొన్నారు.

22న 'డయల్ యువర్ ఎఇ' ప్రోగ్రాం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎపిఇపిడిసిఎల్ తుమ్మపాల సెక్షన్ కార్యాలయంలో ఈ నెల 22 ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల డయల్ యువర్ ఏఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్టు తుమ్మపాల సెక్షన్ ఏఈ దుర్గా ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. తుమ్మపాల సెక్షన్ పరిధిలో ఉన్న వినియోగదారులు తమ విద్యుత్ సంబంధిత సమస్యలను ఏఈ ఫోన్ నెంబర్ 8333811265, లైన్ ఇన్స్పెక్టర్ ఫోన్ నెంబర్ 7981842244కు ఫోన్ కాల్ ద్వారా తెలియజేయాలని కోరారు. ఆయా గ్రామాలకు సంబంధించిన లైన్‌మేన్లకు కాల్ చేస్తే వారి వారి సమస్యలను స్వీకరించడం జరుగుతుందని చెప్పారు. తుమ్మపాల, మార్టూరు గ్రామాల లైన్మెన్ కే.ప్రవీణ్ మొబైల్ నెంబర్ 7013860533, మామిడిపాలెం, మాకవరం, పాపయ్యసంత పాలెం, పాపయ్యపాలెం, ఉడేరు, ఏ.కె.పాలెం, దిబ్బపాలెం, దుడ్డుపాలెం గ్రామాల లైన్మెన్ ఆర్. శ్రీను 8008120208, బవులవాడ, సుందరయ్యపేట, అచ్చియ్యపేట, మొండిపాలెం, వెంకుపాలెం, సీతానగరం, తగరంపూడి, జగన్నాథపురం, మెట్టపాలెం గ్రామాల లైన్మెన్ ఎం. నాగరాజు 9000816210కు తెలియజేయాలని కోరారు.

భారీ వినాయక విగ్రహ ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి ఎన్టీఆర్ స్టేడియంలో వినాయక చవితి సందర్భంగా శ్రీసంపత్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న 126 అడుగుల అతి భారీ లక్ష్మీ గణపతి విగ్రహం ఏర్పాట్లను బుధవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ పరిశీలించారు. అనకాపల్లి ప్రఖ్యాతి గాంచిన సెల్ఫీ కామదేను ప్రసాద్ ఆధ్వర్యంలో పూర్తిగా మట్టితోనే వినాయకుడిని తీర్చిదిద్దడం జరుగుతుందని రత్నాకర్ చెప్పారు.

విధులకు డుమ్మాకొట్టిన వెటర్నరీ అధికారులపై చర్యలు తీసుకోవాలి : వెంకన్న

నెలవారీ సబ్ డివిజనల్ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు డాక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి-కె.కోటపాడు : స్థానిక పశుసంవర్ధక శాఖ పరిధిలోని కె.కోటపాడు, దేవరాపల్లి మండలాలకు చెందిన సుమారు 40 మంది సచివాలయ వెటర్నరీ సహాయకులు, రెండు మండలాలకు చెందిన ఐదుగురు వెటర్నరీ డాక్టర్లు బుధవారం విధులకు డుమ్మా కొట్టి బదిలీల పార్టీలు చేసుకోవడంపై చర్యలు తీసుకోవాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం 11 గంటల నుండి వెటర్నరీ సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో లేకపోవడంతో రైతులు తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారని పేర్కొన్నారు. కె.కోటపాడు వెటర్నరీ ఆసుపత్రి వద్ద ఎడి డాక్టర్ దినేష్ కుమార్ ఆధ్వర్యంలో ఈ బదిలీల పార్టీ జరిగిందన్నారు. పార్టీలు, సన్మానాలు విధులకు ఆటంకం కలగకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తుఫాను, వర్షాల వల్ల పశువులకు ఏ రకమైన అనారోగ్యం కలిగినా వెటర్నరీ సిబ్బంది అందుబాటులో లేకపోతే ఎలా అని వెంకన్న ప్రశ్నించారు. ఇందుకు కారణమైన ఏడి డాక్టర్ దినేష్ కుమార్‌పై సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని వెంకన్న డిమాండ్ చేశారు.

దీనిపై స్పందించిన పశుసంవర్ధకశాఖ ప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ బుధవారం నెలవారీ సబ్ డివిజనల్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా ఇటీవల బదిలీ అయిన కొందరు సిబ్బందికి మధ్యాహ్నం ఒంటిగంట తరువాత ఫేర్వెల్ పార్టీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతే తప్ప తమ సిబ్బంది విధులకు డుమ్మా కొట్టడం అవాస్తమని పేర్కొన్నారు.

ఎల్ఐసి ఏజెంట్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : స్థానిక జీవిత బీమా కార్యాలయం వద్ద బుధవారం భోజన విరామ సమయంలో ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఏఓఐ) యూనియన్ బ్రాంచ్ అధ్యక్షులు పెంటకోట సైదునాయుడు మాట్లాడుతూ ఏజెంట్ల సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. స్టేట్ కమిటీ మెంబరు గొర్లి శంకరవు, సెక్రటరీ కరణం మాణిక్యాలరావు, మాజీ అధ్యక్షులు నడిశెట్టి అప్పారావు, ఉప్పునూరి అప్పారావు మాట్లాడుతూ గతంలో చేపట్టిన నిరసనల, ధర్నాలు కారణంగా ఇప్పటికే అనేక డిమాండ్లను అంగీకరించారని వాటిని వెంటనే నెరవేర్చాలని కోరారు. గ్రూప్ ఇన్సూరెన్స్ వయోపరిమితి 69 నుండి 85 సంవత్సరాలకు పెంపు, జిటిఐ ఇన్సూరెన్స్ మొత్తం 15 లక్షల నుండి 25 లక్షలకు పెంచడం, ప్రతి బీమా ఏజెంట్లకు సంక్షేమ నిధి, హామీ పెన్షన్ అమలు చేయాలని కోరారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్ హరగోపాల్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు గంటా శ్రీరాం, పరమేశ్వరావు, సంఘం నాయకులు ఐత రాము, పీలా శ్రీనివాసరావు, గైపూర్ భాస్కర్, అలంక నాగేష్, కృష్ణ మూర్తి, కలగా ప్రసాద్, వానపల్లి కన్నారావు, తంతపు రెడ్డి త్రినాద్, బొద్దపు లోవరాజు, కోయిలడ రమణ బాబు సాసుబిల్లి శ్రీనివాస్, కొణతాల నూక అప్పారావు, వెన్నల సన్యాసిరావు, దుర్గారావు, చిన అప్పారావు, రామకోటి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

అమరావతిపై దుష్ప్రచారం తగదు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : రాష్ట్ర రాజధాని అమరావతిపై దుష్ప్రచారం చేయడం తగదని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి రోజూ అమరావతిపై ఏదో ఒక బూటక ప్రచారం చేయడాన్ని ఆయన ఖండించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఐకానిక్ బిల్డింగ్ పరిసర ప్రాంతాల్లో నీరు చేరితే, గోరంతల కొండంతలు చేసి ప్రచారం చేయడం సరికాదన్నారు.

వికలాంగుల పింఛన్లు తొలగింపు సరికాదు

ప్రజాశక్తి-అనకాపల్లి : రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అర్హులైన వికలాంగుల పెన్షన్ తొలగించడం దుర్మార్గమని సిపిఐ నేతలు తాకాశి వెంకటేశ్వరరావు , వైఎన్ భద్రం తీవ్రంగా మండిపడ్డారు. పుట్టుకతో పోలియో వ్యాధితో బాధపడుతు కదలలేని వికలాంగులకు సైతం పెన్షన్ తొలగించి ఈ ప్రభుత్వం వారి ఉసురు పోసుకుంటుందని విమర్శించారు.

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు

బిసి బాలికల హాస్టల్ నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని నాయుడు పాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఎన్‌టిపిసి సిఎస్ఆర్ నిధులు రూ.50 లక్షలతో బీసీ బాలికల హాస్టల్ నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎన్టిపిసి ఏజీఎం, ఎన్టిపిసి హెచ్ఆర్ డిపార్ట్మెంట్ ప్రకాష్, ఎంపీడీవో రమేష్ నాయుడు, కూటమి నాయకులు బొద్దపు శ్రీనివాసరావు, వియ్యపు చిన్న, పైల జగన్నాధరావు, మాసరపు అప్పలనాయుడు. గ్రామ సర్పంచ్ కూండ్రపు సీతారామయ్య, ఎంపీటీసీ కూండ్రపు శ్రీరామ్మూర్తి, ఇతర నాయకులు పాల్గొన్నారు.

డిగ్రీలో అడ్మిషన్లకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

ప్రజాశక్తి-చోడవరం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరానికి డిగ్రీ అడ్మిషన్ కొరకు ఆన్‌లైన్‌లో ఓఎఎండిసి ఈ నెల 20వ నుండి 26వ తేదీలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, అడ్మిషన్ల షెడ్యూలు ఆన్లైన్లో చూసుకోవాలని ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. సీట్లు వివరాలు బీఎస్సీ మేజర్ సబ్జెక్ట్ కెమిస్ట్రీ 40 సీట్లు, బీఎస్సీ మేజర్ సబ్జెక్ట్ జువాలజీ 40, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మేజర్ సబ్జెక్ట్ 40, బీఎస్సీ మేజర్ సబ్జెక్టు ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్ 40, బిఏ ఎకనామిక్స్ మేజర్ సబ్జెక్టు 60, బీకాం కంప్యూటర్ అప్లికేషన్ మేజర్ సబ్జెక్టు 60 మొత్తం 280 సీట్లను ఉన్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు సెట్ల జెరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు. కళాశాలలో కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయనున్నామని, మరిన్ని వివరాలకు కళాశాల ఐక్యూఎసి సమన్వయకర్త డాక్టర్ నారాయణమూర్తి 8247470250, డాక్టర్ మల్లిబాబు 9966545448 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

226 మంది వికలాంగుల పింఛన్లు రద్దు

ప్రజాశక్తి-కోటవురట్ల : మండల వ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు 226 మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేసినట్లు ఎంపిడిఒ చంద్రశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల నిర్వహించిన వికలాంగుల పింఛన్ల వెరిఫికేషన్‌లో భాగంగా 40శాతం కంటే తక్కువ ఉండడంతో వాటిని రద్దు చేసినట్లు వెల్లడించారు. అన్నవరంలో 8, బికే.పల్లి 19, బోడపాలెం 9, చిన్న బొడ్డేపల్లి 21, చౌడవాడ 26, కెవి పురం 13, కైలాసపట్నం 6, కొడవటిపూడి 11, కోటవురట్ల వన్ 12, కోటవరట్ల టూ 8, లింగాపురం 10, పీకే పల్లి 9, పాములవాక 19, రాజుపేట 2, సుంకపూర్ 1, తంగేడు 3 రద్దయినట్లు తెలిపారు. రద్దు అయిన వాటిలో 38 మందిని వృద్ధాప్య పింఛన్లుగా, రూ.15000 పెన్షన్ తీసుకుంటున్న ఒక వ్యక్తిని రూ.6000 పింఛనుదారుడుగా గుర్తించినట్లు చెప్పారు.

అన్న సమారాధనకు రూ.50 వేలు విరాళం

ప్రజాశక్తి-అనకాపల్లి : కృష్ణాష్టమి వేడుకలలో అన్నసమారాధన నిమిత్తం ముత్యాల గార్మెంట్స్ అధినేత ముత్యాల వెంకటేశ్వరావు తనయుడు ముత్యాల రాజేష్ బుధవారం స్థానిక నరసింగరావుపేటలోని తమ కార్యాలయంలో దుర్గా లాడ్జి వీధి శ్రీకృష్ణ కమిటీ సభ్యులకు రూ.50 వేలు విరాళం అందించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : అనకాపల్లి పట్టణం గవరపాలెం నిదానం దొడ్డి జీవీఎంసీ ప్రాథమిక పాఠశాలలో మట్టి గణపతి విగ్రహాలను బుధవారం పంపిణీ చేశారు. మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి అనే అంశంపై ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కె.సింహేశ్వరి, జి.రాందేవ్, కె.శ్రీదేవి, జాన్ చెర్రీ, జే.కళ్యాణి, పోలిమేర ఆనంద్ కుమార్, ఎస్. భానుచందర్ సురేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని నిరసన

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో ఆదాయం కోల్పోయిన తమను ఆదుకోవాలని కోరుతూ బుధవారం సీతయ్యపేటలో ఆటో డ్రైవర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు కోరిబిల్లి జగదీష్ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయ ఆదాయం చూపించాలని, లేదంటే ఆర్టీసీలో ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పిళ్లా రాజు, అక్కిరెడ్డి నర్సింగరావు, నారాయణ రావు, పిల్లల రమణ, బి.అప్పారావు, పి.రాము, బి.నానాజీ, పాల్గొన్నారు.

అత్తా మామలపై హత్యాయత్నం

మద్యానికి డబ్బులివ్వలేదని కత్తి, గొడ్డలిలో దాడి

ప్రజాశక్తి-కె.కోటపాడు

మద్యానికి డబ్బులివ్వలేదని పిల్లనిచ్చిన అత్తా మామలపై అల్లుడు కత్తి, గొడ్డలితో దాడి చేసి హత్యాయత్నం చేసిన సంఘటన మండలంలోని కింతాడ పంచాయతీ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... మండలంలోని కింతాడ శివారు గంగాభవాని పాలెం గ్రామానికి చెందిన లాలం నూకరాజు, ఆయన భార్య దేవుడమ్మ కె.కోటపాడులోని తమ సొంత రైస్ మిల్లు, కోళ్ల ఫారం వద్ద పనులు ముగించుకుని వస్తుండగా, కింతాడ గ్రామానికి చెందిన వారి అల్లుడు సిరపరపు శివ స్వామి నాయుడు తనకు మందు కోసం డబ్బులు కావాలని డిమాండ్ చేశాడు. తమ వద్ద డబ్బులు లేవని, ప్రతిరోజు ఇలా తాగి ఇంట్లో వారిని, వీధిలో ఉన్న వారిని ఇబ్బందులు పెట్టడం సరికాదని నూకరాజు సర్ది చెప్పే ప్రయత్నం చేశాడు. తనకు ఎవరూ నీతులు చెప్పనక్కర్లేదని, తనను అనే వాడెవా అంటూ, శివ స్వామినాయుడు ఒక చేత్తో గొడ్డలి, మరో చేత్తో కత్తి పట్టుకుని నూకరాజు మెడపై కత్తితో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావమైన నూకరాజు అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాడు. ఆ సమయంలో అడ్డుకోబోయిన అత్త దేవుడమ్మ పైనా దాడి చేశాడు. ఇది గమనించిన స్థానికులు వారిద్దరినీ ఆసుపత్రికి తరలించారు. నూకరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడు శివ స్వామినాయుడును అరెస్టు చేశారు. ఆయన నుండి కత్తి, గొడ్డలి స్వాధీనం చేసుకున్నారు.

కత్తి, గొడ్డలితో నిందితుడు

శివ స్వామి నాయుడు తరచూ మద్యం సేవించి గ్రామంలో కొంతకాలంగా అలజడి సృష్టిస్తున్నాడని, డబ్బులు ఇవ్వకపోతే ఎంతటి వారిపైనా దాడులు చేస్తున్నాడని గ్రామస్తులు తెలిపారు. కుమారుడు తీరుపై బెంగతో ఇటీవల తండ్రి సీతన్నాయుడు మరణించాడని, భార్యా పిల్లలు కూడా ఇతని వేధింపులు భరించలేక పలు ఇబ్బందులకు గురవుతున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. పోలీసులు ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

కృష్ణమూర్తి మరణ వాంగ్మూలం ఆధారంగా కేసు నమోదు చేయాలి

వ్యకాస రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకన్న

ప్రజాశక్తి-వడ్డాది : పోలీసుల చిత్ర హింసలు తట్టుకోలేక బుచ్చయ్యపేట మండలం ఐతంపూడి గ్రామానికి చెందిన ముచ్చకర్ల కృష్ణమూర్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో నిందితులపై కేసు నమోదు చేయాలని ఏపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకన్న బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కృష్ణమూర్తిని ఒక దొంగతనం కేసులో అరెస్ట్ చేసి జైలుకు పంపించగా, ఆ కేసులో తనను అన్యాయంగా ఇరికించారని కృష్ణమూర్తి ఆవేదన చెంది ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. దీనిపై కృష్ణమూర్తి చనిపోవడానికి ముందే కేజీహెచ్‌లో తన స్వదస్తూరితో రాసిన మరణ వాంగ్మూలంలో కానిస్టేబుల్ గణేష్, హెడ్ కానిస్టేబుల్ అర్జున్, గ్రామానికి చెందిన ముచ్చకర్ల శివ, ఐతంరెడ్డి శివకుమార్ పేర్లు ప్రస్తావించారని పేర్కొన్నారు. మరణ వాంగ్మూలంలో పేర్లు ఉన్న వ్యక్తులను రక్షించడానికి కూటమి నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేయడాన్ని వెంకన్న ఖండించారు. సాధారణంగా ఇలాంటి కేసుల్లో పోలీసులు మరణ వాంగ్మూలం రికార్డు చేయాలని, కాని అలా చేయకుండా పోలీసులు కప్పిపుచ్చారని, కేసు కూడా నమోదు చేయలేదని పేర్కొన్నారు. ఇందులో రాజకీయ జోక్యం చేసుకొని కూటమి పెద్దలు ప్రాణానికి ఖరీదు కట్టడం దుర్మార్గమన్నారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలన్నా, ప్రజల్లో చట్టం పట్ల గౌరవం ఉండాలన్నా కచ్చితంగా మృతుడు కృష్ణమూర్తి మరణ వాంగ్మూలం ఆధారంగా కేసు నమోదు చేసి, దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేకుంటే మానవ హక్కుల సంఘానికి ఫిర్యాదు చేస్తామని వెంకన్న స్పష్టం చేశారు.

బిఎన్ఎస్ సెక్షన్ 104ను రద్దు చేయండి

హైకోర్టులో పిటిషన్

ప్రజాశక్తి- అమరావతి : జీవితఖైదు పడిన ముద్దాయి ఎవరినైనా హత్య చేస్తే ఆ వ్యక్తికి మరణశిక్ష లేదా బతికి ఉన్నంతకాలం జైలుశిక్ష విధించేందుకు వీలుకల్పిస్తున్న భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్)లోని సెక్షన్ 104ను రద్దు చేయాలంటూ హైకోర్టులో పిల్ దాఖలైంది. విశాఖ జిల్లా చోడవరానికి చెందిన బగ్గు వెంకట సత్య చంద్రశేఖర్ వేసిన పిల్‌ను బుధవారం హైకోర్టు విచారించింది. ప్రతివాదులైన కేంద్ర, రాష్ట్ర న్యాయ, హోం శాఖల కార్యదర్శులకు నోటీసులు ఇచ్చింది. కౌంటర్లు దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవి డివిజన్ బెంచ్ ఆదేశించింది. తొలుత న్యాయవాది ఆకుల శ్రీకృష్ణ సాయి భార్గవ్ వాదిస్తూ, మరణశిక్షకు వీలుకల్పించే ఐపిసి సెక్షన్ 303ని సుప్రీం కోర్టు రద్దు చేసిందని, ఈ పరిస్థితుల్లో సెక్షన్ 104 రాజ్యాంగ విరుద్ధమని, ప్రాథమిక హక్కుల ఉల్లంఘనని అన్నారు. కోర్టులకు ఉన్న విచక్షణాధికారాలు లేకుండా పోతున్నాయని చెప్పారు. జీవితఖైదు పడిన వ్యక్తి ఎవరినైనా హత్య చేస్తే సెక్షన్ 104ను అమలు చేయడం తప్ప కోర్టులకు మరో మార్గం లేదన్నారు. వాదనల అనంతరం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసిన హైకోర్టు విచారణను వాయిదా వేసింది.

అధికారులతో సమీక్షా సమావేశం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంపీడీవో సువర్ణరాజు ఆధ్వర్యంలో మండలస్థాయి అధికారులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. విభాగాల వారీగా జరుగుతున్న పనులపై ఎంపీడీవో వివరాలు సేకరించారు. ఇటీవల వర్షాల కారణంగా గ్రామాల్లో పారిశుధ్యం దెబ్బతినే అవకాశముందని భావించి, సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు వ్యాపించకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో మండల పరిపాలనాధికారి లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో కిరణ్ వరప్రసాద్, ఆర్డబ్ల్యూఎస్ అధికారి చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-మునగపాక : ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు బుధవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జనసేన పార్టీ ముఖ్య ప్రతినిధి సుందరపు సతీష్ కుమార్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, పిఎసిఎస్ అధ్యక్షులు ఎల్లపు వెంకట భాస్కరరావు, పెంటకోట నరసింగరావు, కాళ్ళ చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్, బొడ్డేడ అప్పలనాయుడు, ఏవి సత్యనారాయణ, సూరిశెట్టి అప్పలనాయుడు, ఆడారి శ్రీకాంత్, ఎల్లపు సంతోష్ కుమార్, వేగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రుణాలు అందజేస్తున్న పిఎసిఎస్ చైర్మన్ తదితరులు

జెఎల్‌జి గ్రూపులకు వ్యవసాయ రుణాలు

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక దుర్గాంబ పిఏసిఎస్‌లో జెఎల్‌జి గ్రూపులకు పిఏసిఎస్ అధ్యక్షుడు గండి దేముడు చేతుల మీదుగా బుధవారం రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్యాంకులో 5 జాయింట్ లైబిలిటీ గ్రూపులకు రూ.19 లక్షలు రుణాలు అందజేసినట్లు తెలిపారు. ఒక్కొక్క గ్రూపులో 5 గురు సభ్యులు ఉన్నారని, ఒక గ్రూపునకు రూ.5లక్షలు, రెండు గ్రూపులకు రూ.4లక్షలు రూపాయలు చొప్పున, మరో గ్రూపునకు రూ.3.50 లక్షలు, మరో గ్రూపునకు రూ.2.50 లక్షలు అందజేశారు. కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్లు పల్లా తాతారావు, బొబ్బరి కన్నారావు, పిబివిఎస్ఎన్ రాజు, గొర్లి అర్జునరావు, రావిపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

రోగులు ఆధార్ కార్డు, ఫోన్ తీసుకురావాలి

ప్రజాశక్తి-సబ్బవరం : పిహెచ్‌సికి వైద్యం కోసం వచ్చే రోగులు తమ ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన నెంబర్ ఉన్న ఫోన్‌ను తప్పనిసరిగా తీసుకురావాలని స్థానిక పిహెచ్‌సి ప్రధాన వైద్యాధికారి ఎస్ఎన్ఆర్ చక్రవర్తి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ స్థానిక పిహెచ్‌సి రోజుకు 150 నుండి 200 మంది వరకు రోగులు ఓపికి వస్తున్నారని తెలిపారు. వారు ఆధార్ కార్డు, ఆధార్ కార్డుకు లింక్ అయిన ఫోన్ నెంబరు తీసుకొస్తే ప్రతి రోగి యొక్క హెల్త్ రికార్డ్ ఆన్ లైన్‌లో క్రియేట్ అవుతుందని చెప్పారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు ద్వారా ఆన్లైన్లో రోగి వాడుతున్న మందులు, ఏ వ్యాధితో బాధపడుతున్న వివరాలు నమోదవుతాయని పేర్కొన్నారు. దీనివలన రోగి ఏ టైంలో ఏ ఆసుపత్రికి వెళ్ళినా, ఆన్లైన్లో చూసి రోగికి వేగంగా చికిత్స చేయవచ్చని చెప్పారు.

హైస్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

ప్రజాశక్తి-మునగపాక : స్థానిక హైస్కూల్ విద్యార్థులకు మండల టిడిపి అధ్యక్షులు పెంటకోట విజయ్ బుధవారం స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని విజయ్ వాలీబాల్, క్రికెట్ బేస్‌బాల్, బ్యాడ్మింటన్, స్కిప్పింగ్ రూప్స్, హ్యాండ్ రింగ్స్, బాస్కెట్‌బాల్ తదితర క్రీడలకు సంబంధించిన పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, డొక్కా నాగభూషణం, పిఎసిఎస్ అధ్యక్షులు విల్లూరి నర్సింగరావు, కూటమి నాయకులు కాండ్రేగుల శంకర్, ఉల్లింగల గోవిందా, ఆడారి శ్రీకాంత్, పెంటకోట శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై అవగాహన

ప్రజాశక్తి-సబ్బవరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఇంచార్జ్ ఎంపీడీవో కెఎస్ ప్రసాద్ నారాయణరావు ఆధ్వర్యంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డబ్ల్యుఎస్ స్టాఫ్‌కు గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ప్లాస్టిక్ నిర్మూలన, షాపుల వద్ద డస్ట్‌బిన్‌లు ఏర్పాటుపై అవగాహన ర్యాలీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ, సబ్బవరం పంచాయతీ ఈవో వైవి రాజేశ్వరరావు, సచివాయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

మరిడిమాంబను దర్శించుకున్న సాయికృష్ణ

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో గల మరిడిమాంబ అమ్మవారిని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. ఆలయ కమిటీ వారితో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మరిడిమాంబను దర్శించుకున్న సాయికృష్ణ

ప్రజాశక్తి 7
గురువారం 21 ఆగష్టు 2025

వరి నాట్లలో అన్నదాతలు

వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉడుపులు ఆరంభం

వరి నారును తీస్తున్న రైతులు

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు అన్నదాత ఉడుపులు ఆరంభించారు. అయితే వర్షాభావ పరిస్థితుల సక్రమంగా అనుకూలించక పోవడంతో వరి నాట్లు మందకొడిగా సాగుతున్నాయి. మండలంలో వరి సాధారణ సాగు 4350 ఎకరాల విస్తీర్ణం కాగా, ఇటీవల కురిసిన వర్షాలకు ఇప్పటి వరకు సుమారుగా 1300 ఎకరాల్లో మాత్రమే వరి నాట్లు పడ్డాయి. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో జూన్ నెలలో రైతులకు సబ్సిడీపై వరి విత్తనాలు పంపిణీ చేశారు. జులై నెల మొదటి వారంలో వర్షం కురవడంతో రైతులు వెనువెంటనే వరి నారు మడులను సిద్ధం చేసుకుని వరి ఆకు కోసం వరి విత్తనాలు జల్లారు. వరి విత్తనాలు జల్లిన దగ్గర నుండి వర్షాలు ముఖం చాటేయ్యడంతో ఆదిలోనే రైతన్నకు నీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. వరి నారు బతికించుకునేందుకు పడరాని పాట్లు పడ్డారు.

వేసవి తలపించేలా ఎండలు మండిపోవడంతో మొలకెత్తిన వరి ఆకు ఎండిపోవడం ప్రారంభమైంది. రైతులు అనేకసార్లు తడులు పెట్టి వరి నారును కాపాడుకున్నారు. అల్ప పీడన ప్రభావంతో ఇటీవల వర్షం కురవడంతో, రెండు రోజులకు 77 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయింది. దీంతో, వరి మడుల్లో కాస్త వర్షపు నీరు వచ్చి చేరడంతో అన్నదాత వరి నాట్లు వేసేందుకు దమ్ములు ప్రారంభించి, వరి నాట్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు.

మండలంలో దేవవరం, చినరామ భద్రపురం, గొడిచెర్ల,ఉద్దండపురం, గుల్లిపాడు, రమణయ్యపేట, దోసలపాడు, ముకుందరాజుపేట, జి జె పురం, డొంకాడ, ఉపమాక గ్రామాల్లో రైతులు వరి నాట్లు ప్రారంభించారు.నీటి లభ్యత పూర్తిస్థాయిలో లేకపోవడంతో వరి నాట్లు మందకొడిగా సాగుతున్నాయి. పలు గ్రామాల్లో వరి నారుమడులకు బోర్ వెల్స్ నుండి తడులు పెట్టి, వరి నారు తీస్తున్నారు.పలుచోట్ల వరి నారు కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో లేదు. సమృద్ధిగా వర్షాలు కురవకపోవడంతో, పలు గ్రామాల్లో మడుల్లో నీరు చేరకపోవడం, కొన్నిచోట్ల ఆకు అందుబాటులో లేకపోవడంతో ఇంకా ఉడుపులు పూర్తిస్థాయిలో ఊపందుకోలేదు. వర్షాలు సమృద్ధిగా పడి ఉంటే ఈపాటికే వరి నాట్లు పూర్తయ్యేవి.

వరి నాట్లు వేస్తున్న కూలీలు

దోమల నివారణ దినోత్సవం ర్యాలీలు

గొలుగొండలో ర్యాలీ చేపడుతున్న సిబ్బంది

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో వైద్యులు శ్యామ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాల్సిన అవసరం ప్రజలకు ఎంతైనా ఉందని పేర్కొన్నారు. దోమలు నివారణకు దోమ తెరలు ఉపయోగించుకోవాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్‌వి, స్టాఫ్ నర్సు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రోలుగుంట: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమలు దరి చేరవని రోలుగుంట మండలం బుచ్చంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివప్రసాద్ అన్నారు. బుధవారం పిహెచ్‌సి వద్ద ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ ఆడ అనాఫిలిస్ దోమతో మలేరియా వ్యాధి మానవులకు వ్యాపిస్తుందన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చేసుకోవాలన్నారు. వర్షం నీరు నిల్వ ఉంటే తద్వారా దోమలు ఉత్పత్తి పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిహెచ్ఈఓ నూకరాజు, జేమ్స్, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని తాళ్ళపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఎ.మనీషా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి ఎవి.సుబ్బారావు, ఆరోగ్య బోధకులు ఎంఎస్‌వి.ప్రసాద్‌రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేవరాపల్లి : ప్రాణాంతక వ్యాధుల బారిన పడకుండా దోమల వ్యాప్తిని అరికట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దేవరాపల్లి పిహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ డి.వనజ అన్నారు. ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం దేవరాపల్లిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిహెచ్ఓ ఎం ఆనంద్, హెచ్ఎస్ పుష్పరాజు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రోలుగుంటలో అవగాహన కల్పిస్తున్న వైద్య సిబ్బంది

వాటర్ ట్యాంక్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి -రావికమతం: మండలంలో కవగుంట గ్రామంలో జలజీవన్ మిషన్ పథకం ద్వారా మంజూరైన వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను సర్పంచ్ దాసరి సూర్యకుమారి చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మండలంలో కవ్వగుంట గ్రామంలో జల జీవన్ పథకంలో భాగంగా గతంలో కులాయి, పైపులైను, బోరు నిర్మాణం పనులు పూర్తి కాగా ట్యాంక్ నిర్మాణం ఒకటే ప్రారంభం కాలేదన్నారు. గత ప్రభుత్వంలో 20 వేల లీటర్ల సామర్థ్యం గల ఓ. హెచ్.ఎస్. ఆర్ ట్యాంక్ నిర్మాణ పనులకు 41 లక్షల నిధులను మంజూరు చేసిందన్నారు. దీని నిర్మాణ పనులు పూర్తి అయితే గ్రామంలో ప్రజలు అందరికీ మంచి నీటిని సరఫరా చేసే అవకాశం కలుగుతుందన్నారు.

సిపిఐ మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి -గొలుగొండ: ఒంగోలులో ఈ నెల 23, 24, 25 తేదీల్లో జరిగే సీపీఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి జీ.రాధాకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం పాతకృష్ణదేవిపేట దాసరి నాగభూషణం కమ్యూనిటీ హాల్ వద్ద ఈ మహాసభల గోడపత్రికను విడుదల చేశారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల పక్షాన సిపిఐ పోరాడుతోందన్నారు. సీపీఐ సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ మాట్లాడుతూ, విశాఖ స్టీల్ పరిశ్రమను ప్రజలను మభ్యపెట్టి అమ్ముతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేకా భాస్కరరావు, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి దాసరి భవాని, కె.రాంబాబు, శ్రీపాద సురేష్, మేకా సుబ్బారావు, ఎ.శ్రీను, టి.నాగరాజు, టీ.పైదియ్య, జి.గౌరీ, పి.రమణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

ప్రజాశక్తి -మాడుగుల: మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను బుధవారం మాడుగులలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పడాల కొండలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో భాగంగా స్థానిక రావిచెట్టు జంక్షన్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలు మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇంచార్జి పడాల కొండలరావు మాట్లాడుతూ, నూతన టెక్నాలజీకి రాజీవ్ గాంధీ అందించిన సేవలు మరువ లేనివని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏసు రాజు, మండల అధ్యక్షులు పాతరపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ కలెక్టరేట్ : జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అడ్డాల వెంకటవర్మ రాజు మాట్లాడుతూ, భారతదేశానికి ఆధునిక టెక్నాలజీని పరిచయం చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో లక్కరాజు రామారావు, శివకుమార్ పెనుమాల, వంకర ఆనంద్ కుమార్ పాల్గొన్నారు.

మాడుగులలో నివాళి అర్పిస్తున్న నేతలు

డ్రోన్‌ను పరిశీలిస్తున్న పోలీసులు

డ్రోన్‌లతో ప్రత్యేక నిఘా

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని పాకలపాడు, రావణాపల్లి, కొమిర, ఏటిగైరంపేట తదితర గ్రామాల్లో డ్రోన్ సహాయంతో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్.రేవతమ్మ, గొలుగొండ ఎస్సై పీ.రామారావులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి డంప్‌లు, తరలింపు ఉన్నాయా అనే దానిపై విచారించారు. ఎవరైనా గంజాయి తరలింపులో పాల్గొన్నా, సహకరించినా చర్యలు తప్పవని సీఐ హెచ్చరించారు.

అవగాహన కల్పిస్తున్న ఎఒ

గ్రామాల్లో పొలం పిలుస్తోంది

ప్రజాశక్తి -గొలుగొండ: మండలంలోని సీతకండి, ముంగర్లపాలెం రైతు సేవా కేంద్రాల వద్ద మండల వ్యవసాయ శాఖ అధికారిణి కె.సుధారాణి బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ సాగులో తీసుకోవలసిన మెలుకువలు, సస్యరక్షణ, చీడపీడ నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. అధిక వర్షాలతో పంటలకు ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సేవా కేంద్రాల అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

వైసిపి బీసీ సెల్ కమిటీ నియామకం

ప్రజాశక్తి -గొలుగొండ: వైసిపి గొలుగొండ మండలం బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా సుర్ల జగదీష్ నాయుడును నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుండి ఉత్తర్వులు వెలువడ్డాయి. మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా యాళ్ల సన్యాసి నాయుడుతో పాటు మరో 18 మందితో మండల బీసీ సెల్ కమిటీ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వైసిపి పార్టీ మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడు సుర్ల జగదీష్ నాయుడు బుధవారం మాట్లాడుతూ, తనపై ఎంతో నమ్మకంతో మండల బీసీ సెల్ ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ముందుగా మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ శాసనసభ్యులు పెట్ల ఉమా శంకర్ గణేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వైసిపిని మండలంలో మారుమూల గ్రామాల్లో సైతం బలోపేతం చేసేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. మండలంలో ఉన్న వివిధ వైయస్సార్సీపి కమిటీలతో సమన్వయం చేసుకుంటూ ప్రజా ప్రతినిధులు పెద్దలు సూచనలు సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతామన్నారు.

నేడు దుర్గాలమ్మ జాతర

ప్రజాశక్తి రావికమతం : మండలంలో దొండపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గాలమ్మ అమ్మవారి జాతర ఈనెల 21న గురువారం ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. భారీ మందు గుండు సామగ్రితో, బారీ లైటింగ్ తో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను నిర్వాహకులు చేస్తున్నారు.

నేడు రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి -పెదబయలు : స్థానిక గిరిజన రేసిడెన్షియల్ బాలుర పాఠశాల/ కళాశాలకు సిసి రోడ్డు నిర్మాణానికి ఉమ్మడి విశాఖ జిల్లా జెడ్‌పి చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్రమ్మ శంకుస్థాపన చేయనున్నట్లు ప్రిన్సిపాల్ డి.సూర్య శంకరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిసి రోడ్డుకు అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ సుమారు రూ.58 లక్షలు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

వాన పాములను విడుదల చేస్తున్న సిఇఒ

జెడ్‌పి సిఇఒ పర్యటన

ప్రజాశక్తి-నక్కపల్లి: మండలంలో దేవవరం, ఒడిమెట్ట, ఉద్దండపురం గ్రామాల్లో జిల్లా పరిషత్ సీఈఓ పి.నారాయణమూర్తి పర్యటించారు. బుధవారం ఎంపీడీవో డి.సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావుతో కలిసి దేవవరం గ్రామంలో ఇంటింటా తడి పొడి చెత్త సేకరణ, శానిటేషన్ పనులు పరిశీలించారు. సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించి వాన పాములను విడుదల చేశారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస రావును ఆదేశించారు. ఒడ్డిమెట్ట గ్రామంలో వాటర్ స్కీమును పరిశీలించారు. అనంతరం ఉద్దండపురం లో రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి, రైతులకు అవసరమైన యూరియా, ఎరువు అందుబాటులో ఉందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రం సందర్శించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని, వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సకాలంలో రోగులకు వైద్య సేవలు అందించాలని సూచించారు.

బాధ్యతలు స్వీకరిస్తున్న సత్యనారాయణ

పిఎసిఎస్ ఛైర్మన్ సత్యనారాయణ బాధ్యతలు

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని చీడిగుమ్మల పిఎసిఎస్ ఛైర్మన్‌గా బుధవారం భీమిరెడ్డి సత్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్పీకర్ అయ్యన్న తనయుడు, మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మాట్లాడుతూ, రైతుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అన్నదాన సుఖీభవ అమలు చేసిందని చెప్పారు. అనంతరం చైర్మన్ భీమిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ, సొసైటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందజేసి వ్యవసాయాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, కౌన్సిలర్ దనిమిరెడ్డి మధు, నర్సీపట్నం పిఎసిఎస్ ఛైర్మన్ రుత్తల కృష్ణ, నర్సీపట్నం మార్కెట్ యార్డు కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, చోద్యం కోపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్ చిటికెల సాంబమూర్తి, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ పాల్గొన్నారు.

మహిళా డెయిరీ సహకార సంఘాల ఏర్పాటు

ప్రజాశక్తి -మాడుగుల: ఆసక్తి గల మహిళా పాడి రైతు సభ్యులతో మహిళా డెయిరీలు ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని మాడుగుల ఏరియా పశు వైద్యశాల సహాయ సంచాలకులు చిట్టినాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కనీసం 11 మంది మహిళా పాడి రైతులు మొదలుకొని ఎంత మందైనా మహిళలు ఒక గ్రూపుగా ఏర్పడి గ్రామంలో పాలు సేకరించి వారికి నచ్చిన డైరీలకు (విశాఖ డెయిరీ / హెరిటేజ్ / తిరుమల / అమూల్ / దొడ్ల డెయిరీ కి సరఫరా చేసుకోవచ్చునన్నారు. దీని కోసం ప్రభుత్వం పాల కొలత చేయుటకు 2 లక్షలు విలువైన పరికరాలు సరఫరా చేస్తుందని, సభ్యులలో ఒకరిని కార్యదర్శిగా నియమించు కోవచ్చునన్నారు. ఆసక్తి గల మహిళా పాడి రైతులు దగ్గరలోని పశు వైద్యశాల, రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

కార్మిక నేత ఎంకె.పాండేకు ఘన నివాళి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సిఐటియు అఖిలభారత అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన డాక్టర్ ఎంకె.పాండే వర్ధంతిని బుధవారం జగదాంబ సమీపంలోని సిఐటియు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సిఐటియు అఖిల భారత కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ, ఈ సంవత్సరం మొత్తం ఎంకె.పాండే శత జయంతి ఉత్సవాలను జరపాలని పిలుపునిచ్చారు. ఎంకె.పాండే మహారాష్ట్రలో 1925 జూన్ 11న జన్మించారని, 2011 ఆగస్టు 20న మరణించారని తెలిపారు. పాండే చిన్నతనం నుండే అభ్యుదయ భావాలవైపు ఆకర్షితులయ్యారన్నారు. ఆయన పూనే యూనివర్సిటీ నుంచి అర్ధశాస్త్రంలో పిహెచ్‌డి పొందారని తెలిపారు. కార్మిక వర్గం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పోరాడారన్నారు. సిఐటియు అఖిలభారత ప్రధాన కార్యదర్శిగా, అధ్యక్షులుగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారన్నారు. ముఖ్యంగా నూతన ఆర్థిక విధానాలు ప్రవేశపెట్టిన 1990 దశకంలో ఆ విధానాలకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో అన్ని ప్రజా సంఘాలను ఐక్యం చేసి పోరాడారని తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారానే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, వాటిని ప్రైవేటుపరం చేసే చర్యలు ఆపాలని పోరాడారన్నారు. విశాఖపట్నంలో ఉన్న అన్ని ప్రభుత్వరంగ సంస్థల కార్మికులతో ఆయనకు ప్రత్యక్ష సంబంధాలు ఉన్నాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్, షిప్‌యార్డు, బిహెచ్‌పివి, హెచ్‌పిసిఎల్, విశాఖ పోర్ట్ ట్రస్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు కృషి చేశారని తెలిపారు. పేద ప్రజల పక్షాన పనిచేస్తున్న సిపిఎంలో పోలిట్ బ్యూరో సభ్యులుగా కూడా పనిచేశారన్నారు. ఈ వర్ధంతి సభలో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ నాయకులు ఎస్.జోతీశ్వరరావు, ఎం.జగ్గునాయుడు, కెఎం.కుమారమంగళం, పి.మణి, బి.జగన్, పి.వెంకటరావు, కె.చంద్రశేఖర్, డాక్టర్ బి.గంగారావు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న నర్సింగరావు

అనర్హులకు పింఛన్లు రద్దు చేయాల్సిందే

స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ప్రజాశక్తి -నర్సీపట్నం: రాష్ట్రవ్యాప్తంగా దొంగ సర్టిఫికెట్లతో లక్ష మంది వరకు పింఛన్లు పొందుతున్నారని, వీరికి రద్దు చేయాల్సిందేనని స్పీకర్ అయ్యన్న తెలిపారు. బుధవారం అయ్యన్న స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ, 40శాతం దాటిన వికలాంగులకు రూ.6000, వృద్ధులకు, వితంతువులకు 4000 ఇస్తున్నామన్నారు. తప్పుడు ధ్రువపత్రాలతో వికలాంగ పింఛన్లు కాజేస్తున్నారని తన పరిశీలనలో తేలడంతో గడచిన రెండు నెలల క్రితం ప్రభుత్వానికి లేఖ రాశానన్నారు. ఈ మేరకు ప్రభుత్వం స్పందించిందని, ఇందులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష వరకు పింఛన్లు రద్దు కానున్నాయని స్పీకర్ అయ్యన్న వెల్లడించారు, అదేవిధంగా జిల్లాలో ప్రస్తుతం 4148 మంది వికలాంగులు అర్హులు ఉండగా 3349 మందిని గుర్తించామన్నారు. వీరిలో 60 సంవత్సరాల దాటిన వారు 679 మంది ఉండగా వీరికి 4 వేలు చొప్పున ప్రతి నెలా పింఛన్లు అందే విధంగా జాబితాను సిద్ధం చేశామని తెలిపారు. నియోజవర్గానికి వస్తే 792 మందిని అనర్హులుగా గుర్తించామని, వారిలో 8 మందిని తిరిగి 6వేలు పొందే విధంగా డాక్టర్లు గుర్తించారని, అదేవిధంగా 114 మందిని 4వేలు పొందే విధంగా అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు నియోజవర్గ పరిధిలో 670 పింఛన్లు రద్దు చేసినట్లు తెలిపారు.

నిరసన చేపడుతున్న ఏజెంట్లు, నాయకులు

ఎల్‌ఐసి ఏజెంట్ల నిరసన

ప్రజాశక్తి-నర్సీపట్నంటౌన్: ఏజెంట్ల సమస్యలపై ఎల్‌ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఏఐఓ) నర్సీపట్నం బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎల్‌ఐసి కార్యాలయం వద్ద బుధవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఎం.పైడియ్య, సెక్రటరీ వి.శ్రీరామ్‌మూర్తిలు మాట్లాడుతూ, ప్రజలకు ఇన్సూరెన్స్ కల్పించి, భరోసా ఇస్తున్న ప్రభుత్వ రంగ సంస్థ ఎల్‌ఐసీలో అనేక ఏళ్లుగా పనిచేస్తున్న లక్షలాదిమంది ఏజెంట్లకు భరోసా లేదన్నారు. ఏజెంట్లకు ఇవ్వాల్సిన ఇన్సూరెన్స్ 15 నుండి 25 లక్షలకు పెంచాలని, బీమా నిది, పెన్షన్ హామీని అమలు చేయాలని, మెడి క్లెయిమ్ సౌకర్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ, ఇప్పటి వరకు దేశాన్ని పాలించిన ప్రధానమంత్రులు అందరూ ప్రభుత్వ రంగ సంస్థల నిర్మిస్తే, ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేయడం లేక మూసివేయడం చేస్తున్నారని అన్నారు. బిఎస్ఎన్ఎల్, స్టీల్ ప్లాంట్, ఎల్‌ఐసి ఈ రకంగా సంస్థలన్నీ అమ్మేయడమే నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వాల కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ నాయకులు ఎస్.లచ్చపాత్రుడు, ఎన్.రమణ బాబు, జి.రమణబాబు, ఎం.వెంకినాయుడు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కే రామకృష్ణలు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలపై ప్రభుత్వ నిర్లక్ష్యం

గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు

మహాసభలో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-అనకాపల్లి

పారిశుధ్య కార్మికుల పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంతో ఉందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా మహాసభ జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య కార్మికులు కుటుంబాలను మాత్రం ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి కనీస వేతనాలు ఇవ్వడం లేదని, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించలేదని తెలిపారు. కార్మికులకు మేలు చేసే 551, 680, 132, తదితరు జీవోలను అమలు చేయడం లేదన్నారు. పారిశుద్ధ్య కార్మికుల టెండర్ల విధానంలో హైకోర్టు తీర్పు సైతం అమలు కావడం లేదని వాపోయారు. ఇచ్చే అరకొర జీతాలు కూడా మూడు నుండి ఐదారు నెలలకు ఒక్కొసారి ఇస్తున్నారని, దీంతో పతినెల వడ్డీలకు అప్పులు తెచ్చి బాకీలు తీర్చలేక కుటుంబాల రోడ్డును పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని మహాసభ తీర్మానం చేసింది. అనంతరం మహాసభలో నివేదికపై సమీక్షించి భవిష్యత్తు కార్యక్రమాల రూపకల్పన చేశారు.

జిల్లా నూతన కార్యవర్గ ఎన్నిక

యూనియన్ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవాధ్యక్షులుగా ఆర్.శంకర్రావు, జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి అప్పలరాజు, ప్రధాన కార్యదర్శిగా ఆడారి నాగేశ్వరరావు, కోశాధికారిగా నక్క రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దాకారపు శ్రీనివాసరావు, 23 మంది ఉపాధ్యక్షులు, కార్యదర్శి వర్గం, కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాయినిబాబు, సిఐటియు నేతలు సోము నాయుడు ఎస్. బ్రహ్మాజీ, దాకారపు శ్రీనివాసరావు, పరమేశ్వరరావు, చిన్నారావు పాల్గొన్నారు.